



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 126 వెల : 4 సోమవారం 21 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




# హైదరాబాద్‌లో ఎకో టౌన్

**● జపాన్ సంస్థలతో తెలంగాణ ఒప్పందం ● ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్ 20:** జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యావరణహిత కిటాక్యూషు నగరాన్ని సంద ర్శించింది. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు జపా న్‌కు చెందిన ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ రంగాల్లో భాగస్వామ్యం పంచుకుంటుంది. కిటాక్యూషు సిటీ మేయర్ కజుహిసా టేకుచితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అధికారులు భేటీ అయ్యారు. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, పరిశుభ్రమైన నగర మోడల్స్, నదుల పునరుజ్జీవన విధానాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఈఎక్స్‌రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్పీ , నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హెూల్డింగ్స్ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ పై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు సంతకాలు చేశారు. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్‌ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి. ఒకప్పుడు వివరాలు 2లో

## చంద్ర బాబుకు మోడీ,రేవంత్,జగన్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,ఏప్రిల్ 20:** టిడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం నాటికి 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత రాష్ట్రానికి సీఎంగా ఆయన పని చేశారు. ప్రస్తుతం నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ ప్రముఖులు, సినీ నటులు, అధికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడని భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ పోస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, మాజీ సీఎం జగన్, మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్



**/పెద్దపల్లి,ఏప్రిల్ 20:** రాష్ట్రంలో రైతులంతా అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమే ఒటని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పెద్దపల్లిలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా నష్టపోయినరైతులను ఆదుకోవాలని మంత్రులకైనా ఆదేశాలివ్వాలని సూచించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని, మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అన్నారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకో కుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతిం టున్నారని మండిపడుతున్నారు. అది కాంగ్రెస్ సౌజన్యంతో జరిగిన సమావేశందారుస్సలాంలో వివరాలు 2లో



## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

**/అలీఘఢ్, ఏప్రిల్ 20:** దేశంలోని హిందువులకు ఒకే ఆలయం , ఒకే బావి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్ ) అధినేత మోహన్ భగవత్ పిలుపు నిచ్చారు. హిందువులంతా కలిసికట్టుగా ఉండాలి. మతపం ˇమైన సామరస్యాన్ని పెంపొందింపచేయాలని వివరాలు 2లో

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !



**/హైదరాబాద్,ఏప్రిల్ 20:** తెలంగాణ లోని నిరుద్యోగులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త అందించారు. టీజీఎస్ఆర్టీసీలో ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీలో 3038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని త్వరలోనే వివరాలు 2లో



2లో.

## నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు

## తెలంగాణకు దశ, దిశ.. గులాబీ జెండానే : కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 20:** తెలం గాణకు దశ, దిశ గులాబీ జెండానే అని, బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ సమాజం ఎంతో నష్టపోయిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేతలు చేరకల సందర్భంగా మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం, తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడం తెలంగాణ సమాజానికి చారిత్రక అవసరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు కొంత మంది టెంప్ట్ అయి అవకాశమిస్తే మనం తినే గిన్నెలో మట్టిపోసుకున్నట్లు అయిందన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, మంచి చేస్తే ఎవరైనా అభినందిస్తారన్నారు. **కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామనడం అనాగరికం..** బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్షనేత కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం అనాగరిక చర్య అని, గతంలో వైఎస్సార్, చంద్రబాబు మంచి పనులు చేశారని, వారిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో వారు చేసిన మంచి పనులుంటే కేసీఆర్ కొనసాగించారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటున్నారని మండిపడ్డారు. కానీ ఆనావాళ్లు తొలగిస్తామని అనడం అనాగరిక చర్య అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 500 రోజులు అయినా ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు వివరాలు 2లో

## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది : సీతక్క

**ఆదిలాబాద్,ఏప్రిల్ 20:** జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కిందట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన



గిరిజనులను స్మరించేందుకు వివరాలు 2లో

### తమిళనాడుపై హిందీని 'రుద్దడమే'

## త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

- ఉదయనిధి స్టాలిన్ ఆరోపణ



2లో.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

- బత్తుల సిద్దేశ్వర్‌కు ప్రాణ హాని జరిగితే కేంద్రమే బాధ్యత వహించాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**/హైదరాబాద్,ఏప్రిల్ 20:** బిసిలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హిందువులకు ఒకే ఆలయం, ఒకే బావి ఉండాలి: మోహన్ భగవత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కోరారు. అంతా కలిసి ఒకే గుడికి వెళ్లాలి. ఒకే జలాశయానికి వెళ్లి మంచినీరు తీసుకోవాలని, అప్పుడే వారి మధ్య ఉండాల్సిన సోదర బంధం ఇనుమడిస్తుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీఘఢ్‌లో ఆయన ఐదు రోజుల పర్యటనకు ఆదివారం వచ్చారు. ఐక్యతకు ప్రతీక దేవుడు, జలం, మరణానంతర అంత్యక్రియలు ఇవన్నీ కూడా సామూహికంగా జరగాల్సి ఉంది. హిందూ సమాజానికి విలువలు, సంస్కారం కీలకం, సాంప్రదాయం, సాంస్కృతిక విలువుల , నైతిక సూత్రాల మూలాలు ఉన్న సామాజిక వ్యవస్థ నిర్మాణంలో అంతా పాలుపం చుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్వయం సేవకులను ఉద్దేశించి ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. సమైక్యత , సామరస్య మూల సిద్ధాంతాలను ఇంటిలోనూ బయట ఎప్పటి కప్పుడు తమ సందేశం వెలువరిస్తూ ఉండాలి, ఆచరిస్తూ ఉండా లని కోరారు. సమాజానికి నిర్మాణాత్మక శక్తిగా స్వయం సేవక్‌ల బృందం ఉంటుందని తెలిపారు. పండుగలు వస్తే సామూహికత ఉట్టిపడాల్సి ఉంటుంది. జాతీయవాదం, సామాజిక సహజీవన లక్షణాలు అణువణువునా ద్యోతకం కావల్సి ఉందని చెప్పారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రధాన డిమాండ్ తో బిసి హిందూ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ గత 20 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆయనతో చర్చించి దీక్షను విరమింప చేయాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును, రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తోందని ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆయనన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్ర బిజెపి మద్దతు తెలిపిందని, కాని కేంద్ర బిజెపి మాత్రం రాష్ట్ర బిజెపి నిర్ణయానికి విరుద్ధంగా బిసి బిల్లును ఆమోదించకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ ఒకే పార్టీ ఒకే విధానం ఉన్నట్లయితే ఇప్పటికైనా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి ఉద్యమకారుడు, బిసిల డిమాండ్ల సాధన కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా కనీసం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో చర్చించకపోవడం అత్యంత బాధాకరమన్నారు . ఇప్పటికే నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం క్షీణించిందని, తక్షణమే కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సిద్దేశ్వర తో మాట్లాడి దీక్ష విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, ఈ దశలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆయనకు ప్రాణ అని కలిగే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. బిసి ఉద్యమకారుని ప్రాణాలకు హాని జరిగితే కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. రెండు రోజుల్లోనే సిద్దేశ్వరకు మద్దతుగా హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు, బిసి సంఘాలు, కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి దేశవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' త్రిభాషా విధానం, నీట్ లక్ష్యం

### - ఉదయనిధి స్టాలిన్ ఆరోపణ



చెన్నై,ఏప్రిల్ 20: కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ త్రిభాషా విధానం, నీట్, కొత్త విద్యా విధానం (ఎన్ఇపి) అమలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏదో విధంగా తమిళనాడుపై హిందీని 'రుద్దడమే' అని తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆదివారం ఆరోపించారు. చెన్నైలోని నందనం ఆర్ట్ కళాశాలలో ఒక ఆడిటోరియంను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఉదయనిధి కేంద్రం 'కుట్ర' పట్ల అప్రమత్తంగా ఉండవలసిందని వారిని కోరారు. నీట్, త్రిభాషా విధానం ద్వారా తమిళనాడులోని విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. 'విద్యపై కేంద్రం కుట్రలు, అది కలిగిస్తున్న ముప్పులను మీరు అర్థం చేసుకోవాలి. మీ వైఖరిపై మీరు

## హైదరాబాద్‌లో ఎకో టౌన్

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రా మిక కాలుష్యంతో ఇబ్బందులు పడ్డ కిటాక్యూషు నగరం ఇప్పుడు ప్రపంచంలోని పరిశుభ్రమైన నగరాల్లో ఒకటిగా ఎలా మారిందో మేయర్ టేకుచి వివరిం చారు. తమ అనుభవాలు, పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణతో పంచుకునేందుకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సుస్థిరత ఇకపై ఐచ్చికం కాదు అవసరం అని అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పన, అభివృద్ధి, సంపద సృష్టితో పాటు పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయటం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాద కరమై పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా వృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన జపాన్ కంపెనీల పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ కిటాక్యూషు రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ ఏర్పాటు చేయాలనే అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో జపనీస్ భాషా పాఠశాల ఏర్పాటు చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. జపాన్‌లో యువ శక్తి అవసరం ఎక్కువగా ఉందని, మన యువతకు జపనీస్ భాషపై నైపుణ్యం కలిగిస్తే, అంతర్జాతీయంగా వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం మురాసాకి పునరుజ్జీవన ప్రాజెక్టును సందర్శించింది. గతంలో కాలుష్య కాసారంగా ఉన్న ఈ నది, పరిశుభ్రమైన నదీతీరంగా మారిన తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

## సీఎంకు రేవంత్‌కు రైతు గోడు పట్టదా? : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతోనే జరిగిందని, వాటికి నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమకూర్చిందని బండి అన్నారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని, ఆయన ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు మోడీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడన్నారు. ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న నేత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ అని, అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదన్నారు. పది లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టారు! దేశంలో ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయని, వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే అని, వీటిని సగానికిపైగా వక్ఫ్ బోర్డు ముసుగులో కొల్లగొట్టారని సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఒక్క తమిళనాడులోనే రూ.2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్నారన్నారు. తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకున్నారన్నారు. ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లింలకు ఇవ్వలేదని, వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేయడం లేదన్నారు. ఐదు లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత అని, ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత లెక్కలు చెప్పాలని నిలదీశారు. హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణకు దశ, దిశ.. గులాబీ జెండానే : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేయలేకపోయిందని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఓఆర్ఆర్ లోపల.. ఆ రెండు పార్టీలను నమ్మలేదుకాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి మాటలను నమ్మలేదని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓఆర్ఆర్‌లో కాంగ్రెస్ కు ఒక్క సీటు రాలేదని గోషామహల్‌లో మన అభ్యర్థి ఆగమాగం చేయడంతోనే అక్కడ బీజేపీ గెలిచిందన్నారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ రెండూ శత్రువులేనన్నారు. గులాబీ జెండానే తెలంగాణకు గుండె ధైర్యం అన్నారు. చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో తప్పకుండా ఉప ఎన్నికలు వస్తాయని అక్కడ కాంగ్రెస్‌కు దిమ్మతిరేగేలా పార్టీ గెలవాలన్నారు. పదకొండేళ్లుగా హిందూ, ముస్లిలను మతం పేరుతో విభజించడం తప్ప ప్రధాని మోదీ చేసిందేమి లేదన్నారు. తెలంగాణకు మోదీ చేసిందేమిటి? మోదీ ప్రభుత్వం తెలంగాణ సమాజానికి చేసిందేమిటి అని కేటీఆర్ ప్రశ్నించారు. మోదీ వచ్చాక తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. మోదీ, రేవంత్ నెగిటివ్ పాలిటిక్స్ తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ముఖ్యనేతలు రాహుల్, సోనియా గాంధీపై నేషనల్ హెరాల్డ్ కేసులు పెడితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి మాట్లాడలేదని, ఇది రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునేందుకు సంకేతమా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో దాదాగిరీ లేదు..కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క ప్లాట్, వెంచర్, బిల్డింగ్ వద్దకు వెళ్లి దాదాగిరీ చేసే దమ్మున్నోడు లేదని, కానీ కాంగ్రెస్ హాయంలో ఎవరికివారే దోచుకున్నంత దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు డబ్బులు లేవని చెబుతున్న ప్రభుత్వం మూసీకి మాత్రం లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. మూసీతో మురిసే రైతులు ఎంతమంది? దాంతో వచ్చే ఆయకట్టు ఎంతా అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన వద్దనడం లేదని, సంక్షేమ పథకాలు నిధులు లేకుండా మూసీకి సోకులు ఎందుకు అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లకు రెండు బడ్జెట్ లలో నిధులు ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఒక్క ఇటుక పెట్టలేదన్నారు. దేశ జనాభాలో మూడు శాతం కంటే తక్కువ ఉన్న తెలంగాణ రాష్ట్రం కేంద్రం ఇచ్చే 30ఉత్తమ పంచాయతీ అవార్డులు గెలుచుకుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమానంగా తీసుకువెళ్లారని గుర్తు చేశారు.

## నా ప్రయాణంలో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు



/హైదరాబాద్,ఏప్రిల్ 20: సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందంటూ ట్వీట్ చేశారు. "నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తు న్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు

## ఆర్టీసీలో త్వరలోనే 3038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ !

(మొదటి పేజీ తరువాయి)

నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీటిలో 2 వేల డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ ఉద్యోగాలతోపాటు పలు పోస్టులు ఉంటాయని వెల్లడించారు. మొత్తం 3038 ఉద్యోగాల్లో డ్రైవర్ -2000 శ్రామిక్ -743 డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) - 84 డిప్యూటీ సూపరిండెంట్ (మెకానికల్) - 114 డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ - 25 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ - 18 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) - 23 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) -11 అకౌంట్ ఆఫీసర్స్ - 6 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ - 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ - 7 ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు క్యాలండర్ ప్రకారం విడుదల చేయనుందని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసుల అభివృద్ధి పునరంకింతం అయిన ప్రజా ప్రభుత్వం మాది : సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశారు. **పోడు భూములకు పట్టాలు కల్పిస్తాం.. సీతక్క...** భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారు. గిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..? అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , కనకతు కారం, బొంత ఆశా రెడ్డి, ప్రభాకర్, ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు.

## జెడి (యు), బిజెపిలది 'అవకాశవాద' పొత్తు

### ● 'అధికారం' కోసం నితీశ్ పక్షాలు మారుస్తుంటారు: కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆరోపణ

బక్సార్ (బీహార్),ఏప్రిల్ 20: బీహార్‌లో అధికార జెడి (యు), బిజెపి మధ్య పొత్తు 'అవకాశవాదంతో కూడుకున్నది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'అధికారం' కోసమే పక్షాలు మారుస్తుంటారని కూడా ఖర్గే ఆరోపించారు. బక్సార్‌లో దాల్సాగర్ స్టేడియంలో పార్టీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఖర్గే ప్రసంగిస్తూ, ఈ ఏడాది ద్వితీయార్ధంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వానికి అధికార చ్యుతి కలిగించవలసిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'నితీశ్ కుమార్, బిజెపి మధ్య పొత్తు అవకాశవాదంతో కూడుకున్నది. రాష్ట్ర ప్రజలకు అది మంచిది కాదు. నితీశ్ కుమార్ కేవలం పదవి కోసం పక్షాలు మారుస్తుంటారు. మహాత్మా గాంధీని హత్య చేసిన సిద్ధాంతంతో జెడి (యు) చీఫ్ చేతులు కలిపారు' అని ఖర్గే ఆరోపించారు. బీహార్ కోసం రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజీపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానం సంగతి ఏమిటని కూడా ఆయన అడిగారు. ప్రధాని 'అబద్ధాల కర్మాగారాన్ని'

## నూతనంగా నియమితులైన వరంగల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కర్ర మాలతి - శ్రీనివాస్ రెడ్డి, గారికి మరియు వర్ధన్నపేట మహిళ అధ్యక్షురాలు మరుపల్ల అరుణ - సాయికుమార్, గార్లకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కరణగంటి పార్వతమ్మ గారితో నియమాక పత్రాలను అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

**హనుమకొండ జిల్లా :** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన వరంగల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కర్ర మాలతి - శ్రీనివాస్ రెడ్డి, గారికి మరియు వర్ధన్నపేట మహిళ అధ్యక్షురాలు మరుపల్ల అరుణ -





సాయికుమార్, గార్లకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కరణగంటి పార్వతమ్మ గారితో నియమాక పత్రాలను అందజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు నియమితులైన సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసి శాలువాళ్ళతో సత్కరించి మీకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని వారికి సూచించారు.. అలాగే మొదటిసారిగా కార్యాలయానికి విచ్చేసిన వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ గారిని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్లా యకాంతం తో పాటు తదితరులు పాల్గొన్నారు....

## పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం

**పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు...**
**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామన్నారు....**
**జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథిగా ఏఐసిసి కార్యదర్శి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ గారు, జై భీమ్ జై బాపు, జై సంవిధాన్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వర్ రావు, ఎమ్మెల్యే నాగరాజు గారు....**



**హనుమకొండ జిల్లా...**రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్పర్తి టౌన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ హాజరై పాదయాత్రలో పాల్గొనడం జరిగింది....ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ మాట్లాడుతూ...బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు, అంబెద్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామంలో డివిజన్లో వార్డ్ లో పాదయాత్ర చేయాలనీ విశ్వనాథన్ పెరుమాళ్ అన్నారు.అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించదని, జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాలని అన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ఆశయలకు తగ్గట్టుగానే ఇక్కడ రాష్ట్రప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.బిసి కులగనన, ఎస్.సి. వర్గీకరణ బిల్లులు ఆమోదం సామాజిక



విప్లవం తీసుకువస్తుందని అన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపు నివ్వడం జరిగింది.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ...పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు, అంబెద్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది.

నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెల్లాలని ,అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో %ఖఖణూ% చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎఐసిసి కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, హాసన్పర్తి మండల జై భీమ్ జై బాపు జై సంవిధాన్ ఇంచార్జి బంక సరళ, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, నాయకులు మేడిపెల్లి మదన్ గౌడ్, గొర్రె కిరణ్, నరసింహారరాములు ఎల్ఐసి వెంకన్న, అర్రెల్లి వెంకటస్వామి, తల్లా మధు, వీసం సురేందర్ రెడ్డి, మండల,వ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎడ్ల జగన్ జన్మదినం ....





**హనుమకొండ జిల్లా :** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎడ్ల జగన్ తన జన్మదినం సందర్భంగా గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు ఎడ్ల జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పావులురీ రాజేష్, ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, రాంకీ తో పాటు తదితరులు పాల్గొన్నారు....

## కమ్యూనిటీ మీడియేటర్స్ ముఖ్యంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### తెలంగాణ రాష్ట్ర న్యాయసవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి

**ఉమ్మడి వరంగల్ :** జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజున తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి న్యాయమూర్తి ప్రసంగిస్తూ "సమాజంలోని వ్యక్తులు మరియు సమూహాల మధ్య వైరుధ్యాలు, సంఘర్షణలను పరిష్కరించుకోవడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, ఇరుపక్షాల మధ్య వివాదాలలో పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికై నిష్పక్షపాతంగా తమ వంతు సహాయం చేయాలి అని తెలిపారు. సంఘర్షణ ఆరంభ దశలోనే పరిష్కరించబడినట్లయితే డబ్బు మరియు విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. కమ్యూనిటీ స్థాయిలో వాదనలు, వివాదాల పరిష్కారంలో మధ్యస్థతా తత్వాన్ని ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ద్వారా క్లుప్తంగా తెలియజేయడం జరిగింది .

వివాదాలను పరిష్కరించడంలో ఏదైనా సహాయం అవసరమైతే వారు నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను గాని, మండల న్యాయ సేవాధికార కమిటీని గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని సూచించారు.

ఈ సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ మీడియేటర్లకు "ప్రశంసా పత్రాలను" అందజేయడం జరిగింది. సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యం కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత అవసరమని కమ్యూనిటీ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ మరియు సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.






## ఎలక్ట్రిక్ మీటర్ల దుర్వినియోగం పాల్పడ్డ నిందితుడి అరెస్ట్

**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 20,** ఎలక్ట్రిక్ మీటర్ల దుర్వినియోగానికి పాల్పడిన నింధితుడిని దుండిగల్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 454 , పల్లవి ఆశ్రమం దగ్గరలో గల ప్రభుత్వ భూమి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం ఎలక్ట్రికల్ ఏఈ శ్రీ సాయి ఫిర్యాదు మేరకు ఎలక్ట్రికల్ సిబ్బంది , పోలీస్ సిబ్బంది ఉమ్మడిగా జరిపిన దాడిలో నిందితుడు వేణుగోపాల్ కి చెందిన ఒక రూములో 30 ఎలక్ట్రిక్ మీటర్లు లభించినవి. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లకు దాదాపు రెండు సంవత్సరాల నుంచి బిల్లులు చెల్లిస్తూ ఒకే రూమ్లో పెట్టుకోవడం జరిగినది. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లకు ఎటువంటి ఇంటి నెంబర్లు లేకుండా ఎటువంటి పర్మిషన్లు సరైనవి పొందుపరచకుండా అట్టి రూమ్ లో భద్రపరిచి నెల నెల బిల్లులు చెల్లిస్తున్నట్టు తెలిసినది. అట్టి ఎలక్ట్రిక్ మీటర్లను ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి అట్టి మీటర్ల సహాయంతో రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేసుకొనడంలో కుట్ర దాగి ఉన్నదని తెలిసి అట్టి మీటర్లను ఎలక్ట్రికల్ ఏఈ , పోలీస్ సిబ్బంది దాడి చేసి స్వాధీనపర చుకొని ఎలక్ట్రికల్ ఏ ఈ వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఆదివారం మధ్యాహ్నం నిందితుడు వేణుగోపాలు ను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్రాథమిక విచారణలో ఎలక్ట్రికల్ సిబ్బంది కూడా ఇట్టి నేరంలో పాలుపంచుకున్నట్టు తెలిసినది. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి విచారణలో తెలిసిన విషయాల కి అనుగుణంగా దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా స్వర్గీయ కొమర గౌని శంకర్ గౌడ్ దశదినకర్మ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20,** శేరిలింగంపల్లి ప్రముఖ బిసి నాయకులు ఆరాధ్యులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి స్వర్గీయ కొమర గౌని శంకర్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమం ఆదివారం శేరిలింగంపల్లి లోని ఆయన నివాసవ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మిత్ర బృందం పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కాంగ్రెస్, బిజెపి , బిఆర్ఎస్, కమ్యూనిస్టు , బి ఎస్ పి, ఆయన సహచరుడు రాము లు నాయక్ , కపిల్, ఉద్యమకారులు, మిగతా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై పూల తో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్వర్గీయ కొమరగౌని శంకర్ గౌడ్ కుమారులు వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్, గణేష్ , శ్రీనివాస్ గౌడ్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శంకర్ గౌడ్ కుమారులు మాట్లాడుతూ తన తండ్రితో పనిచేసిన ప్రతి ఒక్కరికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఇతర జిల్లాల నుండి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బేరి రామచంద్ర యాదవ్ విలేకరుల తో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉద్దేశించి శంకరన్న గొప్ప అమర వీరుడని కుస్తీ పోటీల్లో రాష్ట్రంలో ప్రథముడిగా నిలిచిన సందర్భంగా రాష్ట్ర కేసరి పైల్వాన్ అని అని ప్రజల్లో చిరస్థాయిగా నిలిచాడని ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకోవడం మన కనీస ధర్మమని అని ఎమ్మెల్యే పోటీ చేయడమే కాకుండా పేదలకు ఎంతో మందికి సహాయం కూడా చేయడం జరిగిందని ఆయన ద్వారా ఎంతోమంది లబ్ధి పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పెద్ద శ్రీశైలం యాదవ్, మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ , రాములు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, సుధాకర్, నవీన్ ,ఈశ్వర్ గౌడ్, ఆర్కే సాయన్న, అందెల కుమార్ యాదవ్, మల్కయ్య, రాంబాబు నాయక్, శ్రీను నాయక్, అభిమానులు, మిత్రులు, బంధువులు, పెద్దలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## బీసు వెంకటేశం గౌడ్ కు 2025 సేవా రత్న అవార్డు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20,** :గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్సింగ్ నగర్కు చెందిన మదర్ థెరిస్సా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసు వెంకటేశం గౌడ్ కు 2025 సేవా రత్న అవార్డు లభించింది. ఆదివారం నగరంలోని రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురికి 2025 సేవా రత్న అవార్డులు ప్రకటించారు. ఇందులో భాగంగా పలు సేవలు చేసే వారిని గుర్తించి 2025 సేవా రత్న అవార్డులను అందజేశారు.

## కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి

**సైబరాబాద్ :** కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... రాజేంద్రనగర్ మంచిరేవుల కు చెందిన భాను ప్రకాష్ (36), అదే ప్రాంతానికి చెందిన అతని స్నేహితుడు నళినికంఠ బిస్వాల్ (37) ఇద్దరు ఐటి ఉద్యోగులు. వీరు ఓడి10టీ1947 గల కారులో మేడ్చల్ నుండి పటాన్ చెరు వైపుకు ఆదివారం ఉదయం తెల్లవారుజామున వెళు తుండగా ఎగ్జిట్ ఫోర్ మల్లంపేట దగ్గరకు చేరుకోగానే కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టాడు. దీంతో వారిరువురూ అక్కడికక్కడే మృతి చెందారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తెలంగాణాలో పెన్షన్ దారులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని పెన్షన్ దారులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, హెచ్ఐవి బాధితులు, నేతన్నలు నెలవారి పెన్షన్ ను అందుకుంటున్నారు. అయితే గత ఐదు సంవత్సరాలలో 2.24 లక్షల మంది పెన్షన్ దారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్టు సెర్ప్ గుర్తించింది.పెన్షన్ విషయంలో వాళ్లకు ఊరటఇక వలస వెళ్లిన వారు వరుసగా మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో వారి పేర్లను పెన్షన్ లబ్ధిదారుల జాబితా నుండి తొలగించింది. అయితే ఎవరైతే తిరిగి తమ సొంత ఊరికి వచ్చి ఉంటారో మళ్ళీ వాళ్లకు పెన్షన్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇక ఇది వలస వెళ్లడం వల్ల పెన్షన్ కోల్పోయిన వారికి కాస్త ఊరట కలిగిస్తుంది.చాలామంది పెన్షన్ లబ్ధిదారులు మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోకపోవడంతో లబ్ధిదారుల జాబితా నుంచి తమ పేరు తొలగించారని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పెన్షన్ కోసం పడరాని పాట్లు పడుతూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అయితే ఈ మేరకు వీరి ఇబ్బందిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం మళ్లీ వీరికి మే 1వ తేదీ నుంచి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.ప్రభుత్వ తాజా నిర్ణయంతో లబ్దిదారుల హర్షంరాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు 4016 రూపాయలు, ఇతర లబ్దిదారులకు 2016 రూపాయలు పెన్షన్ అందుతుంది. ఈ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన విషయం తెలిసిందే. అయితే లబ్ధిదారులు ఎవరైతే మూడు నెలల పాటు పెన్షన్ తీసుకోలేదో వారి పెన్షన్ను నిలుపుదల చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో కాస్త ఆందోళన పడ్డారు. ఇక ఇప్పుడు మళ్లీ వారి పెన్షన్ వారికి ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయ జ్యోతులు మనసులో ఒకటి..



**అమరావతి:**రాజకీయాలంటే.. రాజకీయాలే! మనసులో ఒకటి ఉంటుంది.. బయటకు ఒకటి చెబుతారు. ఈ విషయంలో సీనియర్లను మించి న నాయకులు లేరు. ఇటీవల టీడీపీ సీనియర్ నాయకుడు యనమలరా మకృ ష్ణుడు అయినా.. జేసీ ప్రభాకర్‌రెడ్డి అయి నా.. ఇప్పుడు జ్యోతుల నెహ్రూ అయినా.. అందరిదీ ఒకే దారి. అందరిదీ ఒకటే కోరిక. అదే పదవులు! తన 42 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూనే.. తమ మనసులో కోరికను బయట పెట్టారు యనమల. తనకు రాజ్యసభ తప్ప.. ఇతర పదవులపై ఆసక్తిలేదని కొంత బలంగానే చెప్పుకొచ్చారు.ఇక, జేసీ ప్రభాకర్‌రెడ్డికూడా దాదాపు ఇదే పాట పాడారు. బీజేపీ నాయకుడు, ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డితో ఏర్పడిన వైరం నేపథ్యంలో చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకు ఆయనపై పొగడ్తల జల్లు కురిపించారు. ప్రస్తుతం తాడిపత్రి మునిపల్ చైర్మన్‌గా ఉన్న జేసీ.. ఫ్లైయాష్ విషయంలో ఆదితో ఘర్షణకు దిగిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. తాజాగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మనసులో ఉన్నది బయట పెట్టుకుండా.. పరోక్షంగా ప్రతిపక్ష పాత్రపోషించారు. ఈ క్రమంలోనే ఉచిత బియ్యాన్ని ఆయన ప్రస్తావించారు. అదేవిధంగా ఇతర అంశాలను కూడా ప్రస్తావించారు.కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం.. గత ఏడాది డిసెంబరులో పెద్ద ఎత్తున హైలెట్ అయింది. దీనిని ప్రస్తావిస్తూ.. ఆ కేసులు ఏమయ్యాయో.. ఆ ఏడుకొండలవాడికే తెలుసునని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. అసలు ఒక్క రూపాయికేరేషన్ బియ్యం ఇవ్వమనిఎవరు అడిగారని.. 30 రూపాయలకు ప్రభుత్వం కొని.. ఒక్క రూపాయికి ఇవ్వడం పెద్ద సమస్యగా మారిందన్నారు. ఇవన్నీ.. సర్కారుకు ఇబ్బందికర పరిణామాలేనని ఆయనకు కూడా తెలుసు. పైగా.. ఇప్పుడు ప్రభుత్వంపై పాజిటివిటీ అంతో ఇంతో పెరుగుతున్న క్రమంలో ఇలాంటివి రేపడం వెనుక వుద్దేశం వేరుగా ఉంది.గతంలో అసెంబ్లీలోనూ.. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో జ్యోతుల వాగ్వాదానికి దిగారు. తనను మాట్లాడమంటే మాట్లాడతానని లేకపోతే.. వెళ్లిపోతానని భీష్మించారు. తనకంటే సీనియర్లు అన్నారు.

## పెళ్లికూతురుకు బదులు ఆమె తల్లి..



**ఉత్తరప్రదేశ్:**త్తరప్రదేశ్‌లోని మేరఠ్ జిల్లాలో ఓ వివాహం ఊహించని మలుపు తిరిగి అందరిని షాక్‌కు గురిచేసింది. పెళ్లిపీటల వద్ద వరుడు ఎదురుచూస్తుండగా వధువు స్థానంలో ఆమె తల్లి వధువు వేషంలో కూర్చుని ఉండటం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన నేరుగా పోలీస్ స్టేషన్ దాకా వెళ్ళింది.మేరఠ్‌కు చెందిన 22 ఏళ్ల మొహమ్మద్ అజీంకు, శామలీ జిల్లాకు చెందిన 21 ఏళ్ల మంతశా అనే యువతితో వివాహం నిశ్చయమైంది. వివాహ వేడుకలు సంప్రదాయబద్ధంగా సాగుతుండగా, నిఖా సమయంలో వధువు పేరును 'తాహిరా'గా ప్రకటించారు. ఈ విషయం గమనించిన వరుడు అజీంకు అనుమానం వచ్చి, వెంటనే వధువు ముసుగు తొలగించి చూసాడు. అయితే మంతశా స్థానంలో ఆమె 45 ఏళ్ల తల్లి కూర్చుని ఉండటాన్ని చూసి అజీం అవాక్కయ్యాడు.- మోసపోయిన వరుడు.. బెదిరింపులుఈ మోసం వెనుక తన అన్నా-వదినలు ఉన్నారని అజీం ఆరోపించాడు. వారే వధువు కుటుంబంతో కలసి తనను ఈ వివాహ మాయాజాలంలో నెట్టినట్టు తెలిపాడు. అంతే కాకుండా ఈ వివాహానికి అభ్యంతరం తెలుపితే తనపై లైంగిక ఆరోపణలతో కేసు పెడతామని బెదిరించినట్టు చెప్పాడు.అజీం తన వేదనను వెల్లడిస్తూ, ఈ వివాహం కోసం ఇప్పటికే రూ.5 లక్షల వరకు ఖర్చు చేశానని పేర్కొన్నాడు. మోసానికి గురైన తాను న్యాయం కోరుతూ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## 48 గంటలే గడువు.. ఎంఐఎం దూకుడు



**హైదరాబాద్** :మరో 48 గంటల్లో హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమ ల్లో ఉన్న విషయం తెలిసిందే. ఇక, ఈ రోజు సాయంత్రంతో ఎన్నికల విందులు.. చర్చలకు కూడా ఫుల్ స్టాప్ పడనుంది. ఈ నెల 23న హైదరాబాద్ లోకల్ బాడీ స్థాయిలోని ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగ నుంది. దీనిలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పాల్గొని ఓటు హక్కు వినియోగిం చుకుంటారు.అదేవిధంగా ఎక్స్ అఫిషియో సభ్యులుగా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు(హైదరాబాద్ పరిధిలోని) తమ ఓట్ల ను వేయనున్నారు. ఇక, ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్, కాంగ్రెస్ తప్పుకొన్న విషయం తెలిసిందే. చిత్రంగా ఈ రెండు పార్టీలు.. తెరవెనుక ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నాయన్నది పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారం.

## విడదల రజనీ హంగామా.. ఏం చేశారంటే



**గుంటూరు:**వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజనీ మరోసారి హంగామా సృష్టించారు. వక్ఫ్ సవరణ చట్టం -2025కు వ్యతిరేకంగా గుంటూరు జిల్లా చిలకలూరి పేటలో ముస్లింలు నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొ న్నారు. వాస్తవానికి ముస్లింలు.. అందునా పురుషులు మాత్రమే ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కానీ, మాజీ మం త్రి రజనీ ఈ ర్యాలీలో పాల్గొని హంగామా సృష్టించారు. వక్ఫ్ చట్టం ముస్లింలకు అన్యాయం చేస్తోందని వ్యాఖ్యానించారు. అయితే.. కొందరు ముస్లింలు ఆమె రాకను వ్యతిరేకించారు.మాజీ మంత్రి రజనీ వెళ్లిపోవాలని యువ నాయకులు సహా పలువురు ముస్లింలు కోరారు. అయినప్పటికీ.. ఆమె తగుదునమ్మా.. అంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ వ్యవహారం పోలీసులకు తెలియడంతో మధ్యలోనే విడదల రజనీనివారు అడ్డంగించారు. వెనక్కి వెళ్లిపోవాలని.. ఏదైనా దాడులు జరిగే అవకాశం ఉందని అభ్యర్థించారు. అయినప్పటికీ.. రజనీ ఎవరి మాటా వినకపోగా.. పోలీసులతోనూ వాగ్వాదానికి దిగారు. కేసులు పెట్టుకుంటే ఎన్నయినా పెట్టుకోండి. అని వ్యాఖ్యానించారు.అప్పటికీ సీఐ పలుమార్లు ఆమెకు చెప్పి చూశారు.

# విమానాన్ని మించిన వేగంగా చైనా



**చైనా:**ప్రపంచ రవాణా రంగంలో చైనా మరోసారి తన సాంకేతిక శక్తిని చాటుతోంది. కమర్షియల్ ప్యాసింజర్ విమానాల వేగాన్ని సైతం మించిపోయే అత్యాధునికమైన "తేలియాడే" రైలును అభివృద్ధి చేస్తోంది. చైనా రైల్వే సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా, మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లేవ్) సాంకేతికతతో గంటకు 1000 కిలోమీటర్ల అద్భుతమైన వేగంతో ప్రయాణించే రైలు త్వరలో అందుబాటులోకి రానుంది. ఇది ప్రస్తుతం చైనాలో ఉన్న అత్యంత వేగవంతమైన రైళ్ల గరిష్ట వేగంకంటే కూడా ఈ రైలు వేగంగా దూసుకుపోనుంది.ఈ అత్యాధునిక మాగ్లేవ్ వ్యవస్థలో రైలులోని సూపర్ కండక్టింగ్ అయస్కాంతాలు ఒక ప్రత్యేకమైన ట్యూబ్ లోపలి గోడలపై ఉండే లోహంతో శక్తివంతంగా ఈ పరస్పర చర్య ఫలితంగా రైలు ట్రాక్ నుండి పైకి లేస్తుంది, ఒక గాలి దిండు వంటిది ఏర్పడుతుంది. దీనితో రైలు ఎటువంటి ఘర్షణ లేకుండా అత్యంత వేగంగా ప్రయాణిస్తుంది. ఈ ఘర్షణ లేని డిజైన్ కేవలం వేగాన్ని పెంచడమే కాకుండా శక్తి సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ప్రస్తుతం ఉన్న 11.5 మైళ్ల మాగ్లేవ్ ఎక్స్‌ప్రెస్ లైన్ నుండి ఈ కొత్త హై-స్పీడ్ లైన్ విస్తరించనుంది. ఈ లైన్ చాంగ్‌షాలోని హునాన్ ప్రావిన్స్ రాజధానిలోని విమానాశ్రయం సమీపంలోని చాంగ్‌షా నాన్ స్టేషన్‌ను కలుపుతుంది. ఇప్పటికే షాంఘైలో విమానాశ్రయం నుండి నగర కేంద్రాన్ని కేవలం ఏడు నిమిషాల్లో చేర్చే మాగ్లేవ్ రైలును చైనా విజయవంతంగా నడుపుతోంది. ఇది అధునాతన రైలు సాంకేతిక పరిజ్ఞానంలో దేశం యొక్క తిరుగులేని ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తోంది.- అతుకులు లేని కనెక్టివిటీ: ప్రయాణికులకు నిరంతరాయ సేవలుఈ రైలులో ప్రయాణించేటప్పుడు విశ్వసనీయమైన ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించడానికి పరిశోధకులు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారు. రైలు సొరంగం యొక్క లోపలి గోడల వెంట రెండు సమాంతర కేబుళ్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ కేబుళ్లు వేగవంతమైన మార్పుల వల్ల వచ్చే ఫ్రీక్వెన్సీ షిఫ్ట్‌లకు అనుగుణంగా రూపొందించబడిన విద్యుదయస్కాంత సంకేతాలను విడుదల చేస్తాయి. దీని ద్వారా ప్రయాణికులకు కనీస అంతరాయంతో నిరంతరాయంగా ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉంటాయి.- స్మార్ట్, గ్రీన్ రవాణాకు చైనా బాటచైనా రైల్వే కేవలం వేగవంతమైన రైళ్లను నిర్మించడంపైనే దృష్టి సారించలేదని.. అవి మరింత స్మార్ట్, పర్యావరణ అనుకూలమైనవి. శక్తి-సమర్థవంతమైనవిగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుతో, హై-స్పీడ్ రైలు ప్రయాణంలో ఒక నూతన ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పాలని.. భవిష్యత్తు రవాణా వ్యవస్థను పూర్తిగా మార్చివేయాలని చైనా దృఢంగా సంకల్పించింది. ఈ అత్యాధునిక మాగ్లేవ్ రైలు కేవలం వేగంగా ప్రయాణించడమే కాకుండా, ప్రయాణికులకు ఒక ప్రత్యేకమైన సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడుతోంది. ఊహించని వేగంతో దూసుకుపోయేటప్పుడు కూడా ప్రయాణికులు స్థిరంగా.. సౌకర్యవంతంగా ఉండేలా అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తున్నారు.పర్యావరణ పరంగా చూస్తే, ఈ మాగ్లేవ్ రైళ్లు సాంప్రదాయ హై-స్పీడ్ రైళ్లతో పోలిస్తే చాలా తక్కువ శక్తిని వినియోగిస్తాయి. ఘర్షణ లేకపోవడం వల్ల ఇంజిన్‌పై ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అంతేకాకుండా, ఈ రైళ్లు నేరుగా ఉద్గారాలను విడుదల చేయవు కాబట్టి, కర్బన ఉద్గారాలను తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తాయి. ఈ ప్రాజెక్ట్ చైనా అపారమైన సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యానికి ఒక గొప్ప ఉదాహరణ. సూపర్ కండక్టింగ్ మాగ్నెట్‌లను అభివృద్ధి చేయడం.. వాటిని ఒక సంక్లిష్టమైన రవాణా వ్యవస్థలో సమర్థవంతంగా ఉపయోగించడం అనేది ఒక పెద్ద సవాలు. చైనా ఈ సవాలును స్వీకరించి, ప్రపంచానికి ఒక కొత్త దిక్సూచిని చూపడానికి సిద్ధంగా ఉంది.భవిష్యత్తులో ఈ రైలు మార్గం దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా విస్తరించే అవకాశం ఉంది. ఇది ప్రాంతీయ అనుసంధానాన్ని మరింత మెరుగుపరుస్తుంది. ఆర్థికాభివృద్ధికి గణనీయంగా దోహదం చేస్తుంది. వ్యాపార ప్రయాణికులకు.. సాధారణ ప్రజలకు సమయం.. దూరం యొక్క అవరోధాలను అధిగమించడంలో ఈ రైళ్లు ఒక ముఖ్యమైన సాధనంగా మారతాయి. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్ ద్వారా పొందిన విజ్ఞానం.. అభివృద్ధి చేసిన సాంకేతికత ఇతర రంగాలలో కూడా ఉపయోగపడే అవకాశం ఉంది. సూపర్ కండక్టింగ్ మాగ్నెట్‌ల అభివృద్ధి వైద్య పరికరాలు.. ఇతర పారిశ్రామిక అనువర్తనాలలో విప్లవాత్మక మార్పులకు ఇది నాంది పలకవచ్చు.మొత్తం మీద చైనా యొక్క ఈ నెక్స్ట్-జెనరేషన్ మాగ్లేవ్ రైలు ప్రాజెక్ట్ కేవలం రవాణా రంగంలోనే కాకుండా సాంకేతిక , పర్యావరణ రంగాలలో కూడా ఒక మైలురాయిగా నిలుస్తుంది.

# తిరుమలలో వీఐపీ సిఫార్సు లేఖలు రిజెక్టు అవుతాయెందుకు



**తిరుమల:**కలియుగ వైకుంఠంగా పేర్కొనే తిరుమల తిరుపతికి వెళ్లేందుకు ప్రతి ఒక్కరు ఆసక్తిని చూపుతుంటారు. వేసవి సెలవుల్లో అయితే రద్దీ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే ఉండదు. అయితే.. తిరుమలకు వెళ్లే ప్రతి పది మందిలో ఐదుగురు ఏదో ఒక సిఫార్సు లేఖతో కొండ మీదకు చేరుకుంటారు. కానీ.. కొంతమంది మినహా మిగిలిన చాలామంది తాము తెచ్చే సిఫార్సు లేఖల్ని టీటీడీ అధికారులు తిరస్కరిస్తున్నట్లుగా ఆరోపిస్తుంటారు. టీటీడీ తీరును విమర్శిస్తూ ఉంటారు.ఎందుకిలా జరుగుతుంది? తిరుమలలో వీఐపీలు జారీ చేసే సిఫార్సు లేఖల్ని ఎందుకు తిరస్కరిస్తూ ఉంటారు? దానికి కారణం ఏమిటి? తిరస్కరణకు గురైన లేఖల్లో చాలావరకు సరైన ఫార్మాట్ లో లేకపోవటం.. ప్రొసీజర్ కు అనుగుణంగా జారీ కాకపోవటం కూడా దీనికి కారణంగా చెప్పాలి. కేంద్రమంత్రులు.. ఎంపీలు.. రాష్ట్ర మంత్రులు.. ఎమ్మెల్యేలు.. టీటీడీ బోర్డు మెంబర్లు పోలీసు ఉన్నతాధి కారులు.. ఐఏఎస్ లు .. మీడియా సంస్థలు ఇలా ఒకటి కాదు రెండు కాదు.. చాలా మంది ఈ సిఫార్సు లేఖల్ని జారీ చేస్తుం టారు.అయితే.. మర్చిపోకూడని అంశం ఏమంటే.. సిఫార్సు లేఖల్ని టీటీడీ జారీ చేసిన ఫార్మాట్ లో జారీ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక మంత్రి కానీ ఎమ్మెల్యే కానీ సిఫార్సు లేఖల్ని జారీ చేసే విషయాన్నే తీసుకుంటే.. సదరు మంత్రి.. ఎమ్మెల్యేకు రోజువారీగా ఒక కోటాను టీటీడీ జారీ చేసి ఉంటుంది.ఆ కోటాను మాత్రమే వాడుకోవాలే తప్పించి.. అంతకు మించి సిఫార్సు లేఖల్ని జారీ చేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నది మర్చిపోకూడదు.ఒక మంత్రి ఎవరికైనా వీఐపీ బ్రేక్ దర్శనం కోసం సిపార్సు లేఖ ఇవ్వటానికి ముందు.. దానిని తనవైపు నుంచి టీటీడీ కార్యాలయానికి సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. అది కూడా వారు పేర్కొన్న విధానంలో మాత్రమే. ఇలా జారీ చేసిన లేఖలకు అరుదైన సందర్భాల్లో తప్పించి.. మామూలుగా ఆ లేఖలకు తగ్గట్లుగా సేవల్ని కేటాయిస్తారు. అయితే.. ఎక్కడ తప్పు జరుగుతుందంటే.. తిరుమలకు సిఫార్సు లేఖల కోసం డిమాండ్ భారీగా ఉంటుంది.దీంతో.. తమకు అత్యంత సన్నిహితులు.. బాగా కావాల్సిన వారి విషయంలో ప్రొసీజర్ ప్రకారం ఫాలో అయ్యే నేతలు.. మిగిలిన వారికి తమ పేరుతో ఉన్న లెటర్ హెడ్ మీద తమ విన్నపాన్ని మన్నించాలన్నట్లుగా లెటర్ ఇస్తారు. మరి.. ఈ లేఖలు పని చేయవా? అంటే.. కొండ మీద రద్దీ ఎక్కువగా ఉంటే ఇలాంటి వాటిని అస్సలు పరిగణలోకి తీసుకోరు. రద్దీ లేని వేళలో మాత్రమే.. ఈ లేఖలకు అంతో ఇంతో స్పందించే పరిస్థితి.మొత్తంగా చూస్తే.. తిరుమలకు వీఐపీ సిఫార్సు లేఖ చేతిలో ఉండగానే సరిపోదు.. అది ప్రొసీజర్ కు అనుగుణంగా ఉందా? లేదా? అన్నది చాలా ముఖ్యం. అప్పుడు మాత్రమే.. చేదు అనుభవాల బారిన పడకుండా ఉంటారు. కోరుకున్నట్లుగా శ్రీవారి దర్శనం ఇబ్బందులు ఎదురు కాకుండా పూర్తవుతుంది. వేసవి వేళలో రద్దీ ఎక్కువగా ఉండే ఏప్రిల్ 15 నుంచి మూడు నెలల పాటు సిఫార్సు లేఖల్ని స్వీకరించరు. స్వయంగా వచ్చే వీఐపీ ప్రొటోకాల్ పరిధిలోని భక్తులకు.. ప్రొసీజర్ ప్రకారం అప్లికేషన్లు చేసుకునే వారికి మాత్రమే బ్రేక్ దర్శనాన్ని కల్పిస్తారు. మిగిలిన లేఖల్ని రిజెక్టు చేస్తారు.

# టీడీపీకి మేయర్ పీఠం 26న డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై ఓటింగ్




**విశాఖపట్నం:**గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకున్న కూటమి పార్టీలు.. ఇప్పుడు పదవుల పంపకంపై దృష్టి పెట్టా యి. మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం పెట్టిన కూటమి పార్టీలు విజయం దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి పార్టీల హవా పెరిగింది. దీంతో ఇప్పుడు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను పంచుకునేందుకు పార్టీలు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం మేయర్ పీఠానికి మాత్రమే అవిశ్వాస తీర్మానం జరిగినందున ఈ సీటు మాత్రమే ఖాళీ అవుతుంది. కానీ, డిప్యూటీ మేయర్ విషయం మరోసారి తీర్మానం చేసి అవిశ్వాసం ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది.దీనికి వారం రోజులు సమయం పడుతుంది. ఈ క్రమంలో ఈ నెల 26న డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై ఓటింగ్ జరగనుంది. దీనికి కూడా కోరం పూర్తిగా సహకరించాలి. ఒక్కొక్కసారి మేయర్ విషయంలో అవిశ్వాసం నెగ్గినా.. డిప్యూటీ మేయర్ విషయం లో మాత్రం అవిశ్వాసం ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో కూటమి పార్టీలు ఈ నెల 26న జరగనున్న డిప్యూటీ మేయర్ అవిశ్వాస పరీక్ష వరకు కూడా.. కార్పొరేటర్లను అప్రమత్తంగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. దీంతో భీమిలిలో నిర్వహిస్తున్న క్యాంపును ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగించనున్నట్టు టీడీపీ నాయకులు ప్రకటించారు. ఇక, మేయర్ , డిప్యూటీమేయర్ విషయాలకు వస్తే.. కూటమి పార్టీలైన టీడీపీ, జనసేనలు ఈ రెండు పదవులు పంచు కునేందు కు సిద్ధమయ్యాయి. వివాదాలకు అతీతంగా ఈ పద వులపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చాయి. మేయర్ పీఠాన్ని టీడీపీ తీసుకుం టుందని, డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించనున్నట్టు టీడీపీరాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇక, ఈ రెండు పదవుల విషయంలో నాయకులు పోటీ పడుతున్నారు.అయితే.. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను ఆశిస్తున్నవారి పేర్లను ఎంపిక చేసి.. అధిష్టానానికి సమర్పించనున్నారు. ఇదిలావుంటే.. వైసీపీ బీసీ మహిళను మేయర్‌ను చేసిన నేపథ్యంలో ఇప్పుడు బీసీనికాదని ఓసీ లేదా.. మైనారిటీ వర్గాలకు ఇచ్చే అవకాశం లేదని పార్టీ వర్గాలు చెబు తున్నాయి. ఈ క్రమంలో కూటమి కూడా.. బీసీ నాయకులకే మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు ఇచ్చే అవకాశం ఉంది. కాగా.. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేందుకు రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందని తెలుస్తోంది.

# బెజవాడ పోలీసుల అదిరిపోయే ఐడియా



**ఎన్టీఆర్ జిల్లా :**మన దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. ఏటా రోడ్లపై జరిగే ప్రమాదాల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీటి నివారణకు పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా పూర్తి స్దాయిలో ఫలితం ఉండటం లేదు. దీంతో ఎన్టీఆరి జిల్లా పోలీసులు మరో కొత్త విధానం అమలు చేస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తోందని వారు చెప్తున్నారు.రాత్రి సమయాల్లో రోడ్లు ప్రమాదాల నివారణకు ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ సరికొత్త విధానం అమలు చేస్తోంది. రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశంతో తిరువూరు హైవే సమీపంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రిపూట రోడ్డుపై వెళ్తున్న వాహనాల్ని పోలీసులు ఆపుతారు. డ్రైవర్ ను కిందకు దించి మొహం కడిగిస్తారు. అనంతరం స్నాక్స్ ఇస్తారు. అనంతరం తిరిగి పంపించేస్తారు.. తద్వారా అలసిపోయిన డ్రైవర్లు అలర్ట్ అవుతారని పోలీసులు చెప్తున్నారు.రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించే వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున 3 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి చెప్తున్నారు.

# బీఆర్ఎస్ నేతల మధ్య రజతోత్సవ సభ చిచ్చు



**మహబూబాబాద్ :** బీఆర్ఎస్ నేతల మధ్య రజతోత్సవ సభ చిచ్చు పెట్టింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించే సన్నాహక ప్రక్రియలో భాగంగా నేతల మధ్య ఐక్యత లోపించడంతో వివాదం రాజుకుంది. ఇంతకు ఆ నేతలేవరంటే.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు. రజతోత్సవ సభ జిల్లా సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌పై సొంత పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు.మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారని ఎమ్మెల్సీ రవీందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. సమన్వయ కర్తగా సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులను అందరిని కలుపుకొని పోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# జులైలో జపాన్ లో అంత దారుణం జరగనుందా

**జపాన్:**భవిష్యత్తును ముందే అంచనా వేసి హెచ్చరించే వారు కొందరు ఉంటారు. తెలుగు నేల మీద పోతులూరి వీరబ్రహ్మంగారు. ఆ మాటకు వస్తే ప్రపంచ వ్యాప్తంగా చాలా మందే ఉంటారు. కంటి చూపు లేని బాబా వంగా రాసిన పలు అంచనాలు నిజం కావటం తెలిసిందే. ఆమెను పోలిన రీతిలోనే జపాన్ కు చెందిన ప్రఖ్యాత మాంగా ఆర్టిస్టు ర్యో తత్సుకీ చెప్పిన జోస్యం ఇప్పుడు సంచలనంగా మారింది. అది కూడా ఈ జులైలోనే జరుగుతుందన్న అంచనా పలువురిని భయాందోళనలకు గురి చేస్తోంది. 2011 లోని భారీ సునామీతో జపాన్ చిగురుటాకులా వణికిపోవటమే కాదు.. సదరు సునామీ కారణంగా వేలాది మంది (సుమారు 20 వేలకు మరణించటం తెలిసిందే.2011నాటి సునామీకి మించిన మూడు నాలుగు రెట్ల తీవ్రతతో విరుచుకుపడే సునామీ ఈ జులైలో జరుగుతుందన్నది ర్యో తత్సుకీ చెప్పిన జోస్యం. గతంలో ఆమె చెప్పిన ఎన్నో అంచనాలు నిజం కావటంతో.. మరో మూడు నెలల తర్వాత జరుగుతుందన్న అంచనా ఇప్పుడు వణుకుపుట్టేలా చేస్తోంది. ఈ సునామీ తీవ్రత జపాన్ చరిత్రలోనే దారుణమైన విపత్తు విరుచుకుపడుతుందని



హెచ్చరిస్తున్నారు.1980 నుంచి ఆమె భవిష్యత్తు చెప్పటం ఒక ఎత్తు అయితే.. అలా ఆమె చెప్పిన అంచనాలు ఎన్నో నిజం అయ్యాయి. అదే ఇప్పుడు ఆందోళనకు మూల కారణంగా చెప్పాలి. గతంలో ఆమె ప్రిన్సెస్ డయానా మరణాన్ని ముందే చెప్పటం.. 2020లో విరుచుకుపడిన కరోనా గురించి హెచ్చరించటం లాంటివి చేశారు. "ద ఫ్యూచర్ దట్ ఐ సా" పేరుతో ఆమె ఒక పుస్తకాన్ని రాశారు. అంతేకాదు.. 1999లో ఆమె రాసిన మాంగా సైతం పెను దుమారానికి కారణమైంది.రాకాసి బుడగలు పడగలెత్తుతాయని.. దక్షిణ జపాన సముద్రం మరిగిపోతుందని సునామీ తీవ్రతను ఆమె చెప్పుకుచ్చారు. ఈ సునామీ ధాటికి జపాన్.. తైవాన్.. ఇండొనేషియా.. ఉత్తర మారియానా దీవులు ఈ రాకాసి సునామీకి అతలాకుతలం అవుతాయని చెబుతున్నారు. దీంతో.. ఇదో హాట్ టాపిక్ గా మారింది. విపత్తుల అంశంలో శాస్త్రసాంకేతిక సాయం తీసుకోవాలే తప్పించి.. ఇలాంటి అంశాలలో మూఢనమ్మకాల మీద ఎక్కువ ఫోకస్ పెట్టటం మంచిదికాదన్న హెచ్చరిక చేస్తున్నారు.ఆసక్తికరమైన అంశం ఏమంటే.. తానుచెప్పిన జోస్యం మీద ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతున్నా.. ఆమె తన మౌనాన్ని వీడటం లేదు. జులైలో చోటు చేసుకునే సునామీ తీవ్రత ఎంతన్నది ఒక ఎత్తుఅయిత.. మరో ఐదేళ్లకు అంటే 2030లో కరోనాకు మించిన మరో విపత్తు విరుచుకుపడుతుందని హెచ్చరిస్తున్నారు. అయితే.. దీనికి ముందు జులైలో విరుచుకుపడే సునామీ తర్వాత.. మిగిలిన అంశాల గురించి ఆలోచించొచ్చన్న మాట వినిపిస్తోంది.

# తెలంగాణా ఖజానా గుట్టు చెప్పేసిన కామ్రేడ్



**హైదరాబాద్ :**ఇంట్లో బీరువాలో ఏముందో ఎవరికీ తెలియదు. అలా చెప్పరు కూడా. ఎందుకంటే అప్పుకు అయినా లేదా మరో సాయానికి అయినా ఆ ఫ్యామిలీ ఇమేజ్ చాలా ముఖ్యం. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒక పెద్ద అనుకుంటే అక్కడ ఉన్న ఖజానా బీరువా అనుకుంటే ఆ గుట్టూ కూడా ఎవరూ చెప్పరు. పాలకులు అయితే డబ్బులు లేవు అని అలా ఏదో యాధాలాపంగా రాజకీయ ఎత్తుగడలలో భాగంగా కూడా చెబుతూంటారు. కానీ నిజంగా ఎంత ఉందో ఏముందో ఎవరికీ చెప్పరు.అయితే తెలంగాణా ఎమ్మెల్యే సీపీఐకి చెందిన కూనంనేని సాంబశివరావు తెలంగాణా ఖజానా గుట్టు ఏమిటో చెప్పేశారు. ఆయన తాజాగా కొత్తగూడెంలో పర్యటిస్తూ ఖజానా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను సైతం ఇచ్చేందుకు ఇబ్బందు పడాల్సి వస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.అందువల్ల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన కొన్ని హామీలను నెరవేర్చడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు అని కీలకమైన వ్యాఖ్యలను కూడా చేశారు. ఇక కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల విషయానికి వస్తే పేదింటి యువతులకు లక్షా పదహారు వేల రూపాయలతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పింది.అంతే కాదు ఇతర హామీలు కూడా ఉన్నాయి. అయితే సీపీఐకి చెందిన సాంబశివరావు ప్రభుత్వానికి అనుకూలంగానే మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని ఆయన అన్నారు. అందువల్ల ఇప్పట్లో లక్ష నూట పదహార్లు ప్రతీ పేద యువతి హామీ కానీ అలాగే తులం బంగారం కానీ నెరవేర్చడం కష్టమన్నట్లుగా మాట్లాడారు.

అయితే ఇది ఇపుడు చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణా రాష్ట్రం అయితే సంపన్న రాష్ట్రంగా ఉందన్న భావన ఉంది. దానికి తోడు అనేక హామీలను ఇచ్చి మరీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇక మహిళలందరికీ ఉచిత బస్సు పథకాన్ని అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అమలు చేసింది. రైతులకు రుణ మాఫీ చేసింది.అయినా సరే కీలకమైన హామీలు కొన్ని ఉన్నాయి. వాటిని అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతూ వస్తోంది. ఈ సమయంలో సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు అయితే చర్చనీయాంశం అవుతున్నాయి. నిజంగా ప్రభుత్వం హామీలు ఇప్పట్లో అమలు చేయలేదా అన్నది అందరిలోనూ పట్టుకుంటోంది. ఒకవేళ అదే కనుక జరిగితే పరిస్థితి ఏమిటి అంతా ఆందోళన చెందే అవకాశం ఉంది.మరో వైపు చూస్తే విపక్షాలకు ఈ రకమైన వ్యాఖ్యలు ఊతమిస్తాయని వారికి ఆయుధంగా మారుతాయని కూడా అంటున్నారు. మంచి ఉద్దేశ్యంలో కామ్రేడ్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి గురించి వివరించినా ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెలంగాణా సర్కార్ కి జీతాలు కూడా ఇవ్వడం కష్టంగా మారుతోందా అన్న చర్చ ఇపుడు అంతటా ఉంది. చూడాలి మరి దీని మీద కాంగ్రెస్ పెద్దలు ఏ రకంగా రియాక్ట్ అవుతారో.

# శబరి.. పాలిటిక్స్ రివర్స్.. వాట్ హ్యాపెన్డ్

**హైదరాబాద్ :**టీడీపీ కర్నూలు ఎంపీ బైరెడ్డి శబరి వ్యవహారం.. పైన పటారం లోన లొటారం అన్నట్టుగా ఉందని తెలుస్తోంది. ఎన్నికలకు ముందు వరకు బీజేపీలో ఉన్న శబరి.. తర్వాత అనూహ్యంగా టికెట్ పొంది.. విజయం సాధించారు. అయితే.. నియోజక వర్గంలో కాకలు తీరిన టీడీపీ నాయకులకు ఆమె ఢీ అంటే ఢీ అన్నట్టుగా వ్యవహరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ.. శబరి దూకుడును వారు పట్టించుకోవడం లేదు. పైగా.. ఆమెనే పక్కన పెడుతున్నారన్న చర్చసాగుతోంది.కర్నూలు పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చక్రం తిప్పాలని శబరి భావించారు. ఇది తప్పుకాదు. కానీ, అప్పటికే కొన్నేళ్లుగా టీడీపీ తరఫున కార్యక్రమాలు నిర్వహించి వారు. ప్రస్తుతం విజయం దక్కించుకున్న వారు.. తమ హవాకు అడ్డుపడితే ఊరుకుంటారా? ఇప్పుడు ఇదే జరుగుతోంది. పాణ్యంలో చిన్న వ్యవహారం.. ఎంపీని ఇబ్బంది పెట్టింది. ఒక చిన్న ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం స్వీపర్, వాచ్‌మెన్



విషయంలో ఎంపీ పతానికి పోయారు. తన వారినే నియమించాలని పట్టుబట్టారు.

కానీ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాత్రం ఎంపీ శబరి తాలూకు మనుషులను పక్కన పెట్టి తన వారిని నియమించుకున్నారు. దీనిపై పెద్ద ఎత్తున శబరి యాగీ చేసినా ఫలితం దక్కలేదు. ఇక, ఈ వ్యవహారం ఇలా ఉంటే.. తన సొంత నియోజకవర్గం నందికొట్కూరు నుంచి ఒకరిద్దరు అనుచరులకు నామినేటెడ్ పదవులు ఆశపెట్టారు శబరి. వారికి ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు కూడా లిస్టు పంపించారు. కానీ, ఆమె చెప్పిన వారికి పదవులు దక్కలేదు.పైగా.. ఆమె నిరంతరం ఢీ అంటే ఢీ అన్నట్టుగా వ్యవహరిస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి వర్గానికి చంద్రబాబు వీరతాళ్లు వేశారు. దీంతో నిన్న మొన్నటి వరకు శబరి వెంటే తిరిగిన వర్గంలోని కౌన్సిలర్లు.. శివానందరెడ్డి గ్రూపులోకి చేరిపోయారు. ఇలా సొంత నియోజకవర్గంలోనే శబరి రాజకీయ సవాళ్లు ఎదుర్కొంటున్నారు. పైకి మాత్రం తను హవానే చెల్లుతోందని చెబుతున్నా.. అంతర్గతంగా ఆమె బీజేపీ నాయకులతో కలిసి తిరుగుతుండడంతో టీడీపీనాయకులు తమ పార్టీ ఎంపీనే అయినప్పటికీ.. దూరం పెడుతున్నారు.

# కొలువుల కోత.. బెంగళూరు, హైదరాబాద్ గూగుల్ షాక్




**హైదరాబాద్ :**భారత్‌లో గూగుల్ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ప్రకటనలు, సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి లేఆఫ్స్ ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. గూగుల్ ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ, వచ్చే వారం నుంచి తొలగింపు ప్రక్రియ ప్రారంభం కానుందని బిజినెస్ స్టాండర్డ్ అంచనా వేసింది.ఇటీవల గూగుల్ ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ విభాగంలో జరిగిన పునర్వ్యవస్థీకరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే వందలాది మంది ఉద్యోగులను తొలగించారు. ఆండ్రాయిడ్, పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్ వంటి కీలక ఉత్పత్తులను ఈ విభాగం పర్యవేక్షిస్తుంది. అభివృద్ధి చెందుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా సంస్థ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నిస్తున్నందున, నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.అయితే, ఇంజినీరింగ్ ఉద్యోగుల విషయంలో గూగుల్ కాస్త సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. హైదరాబాద్, బెంగళూరులోని టెక్నికల్ పొజిషన్లలో ఉన్న ఉద్యోగులను నేరుగా తొలగించే బదులు, వారిని లాభదాయకమైన ఇతర ప్రాజెక్టుల్లోకి బదిలీ చేసే అవకాశం ఉంది.గత సంవత్సరం గూగుల్ తన ప్లాట్‌ఫామ్స్, డివైజెస్ బృందాలను విలీనం చేసింది. ఈ విలీనం తర్వాత ఉద్యోగుల సంఖ్యను తగ్గించేందుకు స్వచ్ఛంద విరమణ పథకాలను కూడా ప్రవేశపెట్టింది. ఈ ఏడాది ప్రారంభంలో ఒక గూగుల్ ప్రతినిధి మాట్లాడుతూ విలీనం తర్వాత ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా కొన్ని తొలగింపులు జరిగాయని అంగీకరించారు. అంతేకాకుండా, జనవరిలో తమ ఉద్యోగులకు స్వచ్ఛందంగా నిష్క్రమించడానికి కొన్ని ఆఫర్లు ఇచ్చినట్లు గూగుల్ ధ్రువీకరించింది.తాజాగా వస్తున్న ఈ వార్తలు బెంగళూరు, హైదరాబాద్‌లోని ఉద్యోగుల్లో తీవ్రమైన ఆందోళనను కలిగిస్తున్నాయి. ఒకవైపు కంపెనీ పునర్వ్యవస్థీకరణ చర్యలు, మరోవైపు తొలగింపుల భయంతో వారు భవిష్యత్తుపై దిగులు చెందుతున్నారు. గూగుల్ ఈ పరిస్థితిని ఎలా చక్కదిద్దుతుందో చూడాలి.

# బిడ్డల ప్రాణాలు తీస్తున్న కన్నతల్లులు..



**హైదరాబాద్ :**సృష్టికి మూలం అమ్మ. అటువంటి అమ్మ తన బిడ్డలను కడుపున పెట్టుకుని చూసుకుంటుంది. కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. బిడ్డలకు చిన్న కష్టం వచ్చిన ఆ తల్లి గుండె విలవిలలాడుతుంది. అటువంటి అమ్మతనం ఇప్పుడు ఏమైపోతుంది? బిడ్డల పట్ల తల్లికి ఉండే మమకారం ఎటు పోతుంది? అన్నది అందరిలో మెదులుతున్న ప్రశ్న.బిడ్డల ప్రాణాలు తీస్తున్న తల్లులుతన ప్రాణం పోయినా బిడ్డల జీవితం బాగుండాలని కోరుకునే అమ్మ బిడ్డల ప్రాణాలు ఎందుకు తీస్తుంది? పేగు తెంచుకు పుట్టిన బంధాన్ని ఎందుకు కాదనుకుంటుంది? వంటి ప్రశ్నలు ప్రస్తుతం రోజు జరుగుతున్న సంఘటనలను బట్టి పదేపదే ఉత్పన్నమవుతున్నాయి. తల్లులు కర్కశంగా బిడ్డల ప్రాణాలు తీస్తున్న ఘటనలు ఇప్పుడు సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి.మొన్నటికి మొన్న ఓ అమ్మ ఇద్దరు చిన్నారులకు మరణ శాసనం రాసింది. పిల్లలకు చిన్న గాయం అయితేనే తట్టుకోలేని కన్నతల్లి ఇద్దరు కుమారులను వేట కొడవలితో అత్యంత దారుణంగా నరికి చంపింది. హైదరాబాద్లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారంలో ఇద్దరు చిన్నారులను చంపి, తను ఆరంతస్తుల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.గాజుల రామారం ఘటన మరచిపోక ముందే ప్రగతినగర్ లో దారుణంపిల్లలకు శ్వాసకోశ సమస్యలు, తనకు కంటి సమస్య ఉండడంతో, భర్త పట్టించుకోవడంలేదని నిరాశలో ఆ తల్లి మానసిక వేదనకు గురై ఇద్దరు చిన్నారులను అత్యంత కర్కశంగా హతమార్చి తను ఆత్మహత్యకు పాల్పడింది. ఇక ఈ ఘటన మరిచిపోకముందే తాజాగా మేడ్చల్ బాచుపల్లి పీఎస్ పరిధిలో ప్రగతి నగర్ లో దారుణం చోటుచేసుకుంది. నాలుగేళ్ల కన్న కూతురికి విషమిచ్చి కూతురు ప్రాణాలు తీసిన తల్లి, తను కూడా ఆత్మహత్యకు పాల్పడింది.32 ఏళ్ళ కృష్ణ పావని కన్న బిడ్డకు విషమిచ్చి చంపి, తను కూడా విషం తీసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. కూకట్పల్లి ప్రసాద్ ఆస్పత్రికి తరలించి ఆమెకు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ఘటన పైన కేసు నమోదు చేసి తల్లి కుమార్తెను చంపి తను ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.కష్టాలు ఎన్ని వచ్చినా, సమస్యలు ఏవైనా సరే ధైర్యంగా బిడ్డల కోసం ఎదుర్కోవలసిన తల్లులు, ఆ బిడ్డల ఉసురు తీసి, తాము కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. క్షణికావేశంలో తల్లులు తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలు అమ్మతనానికి మాయని మచ్చగా మారుతున్నాయి. ఇకనైనా తల్లులు కష్టాలు వచ్చినప్పుడు తాము ధైర్యంగా బతుకుతూ బిడ్డలకు బతుకుబాట చూపాలి కానీ, ఇటువంటి తొందరపాటు చర్యలకు అవుతుంది.

## బీసీ వర్సెస్ బీసీ టీడీపీ వైసీపీల మధ్య కొత్త పోరు



**విశాఖ :**విశాఖ మేయర్ గా నాలుగేళ్ళ పాటు వైసీపీకి చెందిన మహిళా నాయకురాలు హరి వెంకట కుమారి వ్యవహరించారు. ఆమె పూర్వాశ్రమంలో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. విద్యాధికురాలు. ఆమె బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో పాటు బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు. తాము విశాఖ నగరంలో అత్యధిక జనా భా ఉన్న యాదవులకు అధికార పదవులు ఇచ్చి న్యాయం చేశామని వైసీపీ చెబుతోంది.యాదవులు సిటీలో అత్యధికంగా ఉన్నారని వారిని కాదని ఇపుడు తమ పార్టీ మేయర్ ని అకారణంగా అన్యాయంగా టీడీపీ కూటమి దించేసింది అని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది యాదవ సామాజిక వర్గం మనోభావాలను దెబ్బ తీయడమే అని విమర్శిస్తున్నారు.యాదవులకే మళ్ళీ మేయర్ పీఠం ఇవ్వగలరా అని వైసీపీ నేతలు సవాల్ చేస్తున్నారు. టీడీపీ కూటమి తరఫున గవర సామాజిక వర్గానికి చెందిన పీలా శ్రీనివాసరావు పేరుని మేయర్ పదవికి ఖరారు చేశారు. దాంతో యాదవ సామాజిక వర్గానికి డిప్యూటీ మేయర్ గా చాన్స్ ఇస్తామని అంటున్నారు.అయితే అలా కాదు యాదవ మహిళను తీసేశారు కాబట్టి అదే సామాజిక వర్గానికే మేయర్ ఇవ్వాలని వైసీపీ నేతలు అంటున్నారు. విశాఖలో యాదవ సామాజిక వర్గం అధికంగా ఉంది. దాంతో ఆ వర్గం నేతలు కూడా మేయర్ సీటుని తమకే ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో రాజకీయంగా టీడీపీని ఇరకాటంలో పెట్టేందుకు వైసీపీ ఈ రకమైన వ్యూహాన్ని రచిస్తోంది అని అంటున్నారు.అయితే విశాఖ సిటీలో యాదవుల తరువాత గవరలు కూడా అత్యధిక సంఖ్యలో ఉన్నారు. జీవీఎంసీ ఏర్పాటు అయ్యాక యాదవులకు ఇద్దరికి మేయర్ చాన్స్ వచ్చింది. కానీ గవరలకు రాలేదు. దాంతో ఆ లోటుని భర్తీ చేస్తున్నామని కూటమి నేతలు అంటున్నారు. పైగా 2021 ఎన్నికల ముందు భీమిలి అనకాపల్లి సహా మున్సిపాలిటీలు జీవీఎంసీలో కలిపేసి 98 వార్డులుగా చేశారు. అలా చూసుకుంటే గవరల బలం కూడా అధికంగా పెరిగింది అని గుర్తు చేస్తున్నారు.అనకాపల్లి, విశాఖ పశ్చిమం, గాజువాక, పెందుర్తిలలో గవరలు అధికంగా ఉన్నారని చెబుతున్నారు.

## ప్రజారోగ్యానికి ఇదో ప్రమాదకర హెచ్చరిక



**హైదరాబాద్ :**హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి ఊబకాయం, అధిక రక్త చక్కెర స్థాయిల పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు పెరుగుతున్న కొవ్వు కాలేయం, మధుమేహం , ఇతర సంబంధిత ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి.. తిప్పికొ ట్టడానికి సహజమైన జీవనశైలి మార్పుల యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ నాగేశ్వరరెడ్డి నొక్కి చెప్పారు. సరైన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్ర పోవడం , క్రమం తప్పకుండా యోగా చేయడం వంటి వాటి ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ఆయన సూచించారు.అయితే ఇటీవల బరువు తగ్గించేందుకు అందుబాటులోకి వస్తున్న ఇంజెక్షన్ల వినియోగంపై డాక్టర్ నాగేశ్వరరెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఇంజెక్షన్లలో సాధారణంగా ఉండే (గ్లూకాగాన్-లైక్ పెప్టైడ్-1) గురించి ఆయన వివరించారు. అనేది సహజంగా మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఒక గట్ హార్మోన్. ఇది ఆకలిని నియంత్రించడంలో.. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరం సహజంగా ఉత్పత్తి చేసినప్పుడు ఇది ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, కృత్రిమంగా ఇంజెక్ట్ చేయడం అనేక ప్రమాదాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డి హెచ్చరించారు.కృత్రిమంగా ఇంజెక్ట్ చేయడం వల్ల శరీరానికి అందే మోతాదు నియంత్రణలో ఉండదని, దీని కారణంగా అనేక దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వైద్య పర్యవేక్షణ లేకుండా తరచుగా ఈ ఇంజెక్షన్లను ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారడం.. "ఒజెంపిక్ ఫేస్" వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## లేచింది పురుష ప్రపంచం...కమిషన్ ఏర్పాటు కోసం




**హైదరాబాద్ :**ఇప్పటికి ఏడున్నర పదుల క్రితం ఒక పాత తెలుగు పాటను పింగళి నాగేంద్రరావు అనే మహా కవి రచించారు. లేచింది మహిళా లోకం అంటూ. ఆ తర్వాత మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకున్నాయి. వారి హక్కులను కాపాడేందుకు ప్రత్యేక మహిళా కమిషన్ ని జాతీయ స్థాయిలో రాష్ట్రాల స్థాయిలో రాజ్యాంగ బద్ధంగా ఏర్పటు చేశారు. దాంతో అబలలకు ఎంతో మందికి న్యాయం దక్కింది.అయితే రానూ రానూ వికసిస్తున్న చైతన్యంతో లోకం కొత్త పుంతలు పోతోంది. లింగ వివక్ష కోణానికి అతీతంగా బాధితులు ఎవరైనా ఉండొచ్చు అన్నది కూడా బాగా తెలిసి వచ్చింది. మోసపోయేవారు ఫలానా జెండర్ కి చెందిన వారే అన్న గుడ్డి భ్రమలకు కాలం చెల్లుతున్న వేళ బలవంతుడు అని సమాజం దృష్టిలో గట్టి ముద్ర ఉన్న పురుషుడు కూడా డీలా పడుతున్నారు. చాలా సందర్భాలలో మోసపోతూ మౌనంగా తన జీవితాన్ని చాలిస్తున్నాడు.ఒకప్పుడు భర్త బాధితులు అయిన మహిళలు ఎక్కువగా కనిపించేవారు ఇపుడు కూడా ఉన్నారు. అయితే మహిళలలో వచ్చిన చైతన్యం వల్ల కావచ్చు లేదా చట్టాల భయం వల్ల కావచ్చు కొంత అదుపులో ఉన్నాయని అంటున్నారు. అదే సమయంలో పురుషులకు ఏ చట్టపరమైన రక్షణ లేకపోవడం వల్ల వారి విషయంలో ఇబ్బందులు వస్తున్నాయి.

## గ్రామీణ సంపద సృష్టికి అరుదైన సంకల్పం



**హైదరాబాద్ :**'తెలంగాణలో అరుదైన వృక్ష జాతులకు అనుకూలమైన అటవీ ప్రాంతం... ఆంధ్రాలో జీవవైవిధ్యం నిండిన తూరుపు కనుమలలో అపార మైన సహజవనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుంటే సంపదను పెంచుకోవచ్చు' అంటారు ఆదివాసీ ప్రాంతాల్లో ఎక్కువకాలం పనిచేసి, అక్కడి సహజ వనరులపై అధ్యయనం చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వి.ఎం.మనోహర ప్రసాద్. చెప్పడమే కాదు, ఎలాచేయాలో చేసి చూపించారు. ఆ విశేషాలే ఇవి.గ్రామీణ సంపద సృష్టికి అరుదైన సంకల్పంరెండు తెలుగు రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో వేలాది ఎకరాల బీడు భూములు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో నల్లతుమ్మ, మద్ది, కొంకుడు, కిత్తనార పెంచుకోవడానికి భూమిలేని పేదలకు అవకాశం ఇస్తే సహజ వనరులు అభివృద్ధి చెందడమే కాక సంపదను సృష్టించి పేదల జీవనోపాధిని పెంచవచ్చు.తుమ్మ కొమ్మలను కాల్చి బొగ్గుగా మారిస్తే అల్యూమినియం పరిశ్రమల్లో డిమాండ్ ఉంది. నల్లమద్ది, తెల్లమద్ది చెట్లపై పట్టుగుడ్ల నుంచి వచ్చే లార్వాను వదిలితే ఆ పురుగులు చెట్ల ఆకులను తింటూ, పెరిగి ఆ చెట్లమీదే పట్టుగూళ్లను అల్లుతాయి. ఇలా ఉత్పత్తి చేసిన గుడ్లను 'కాకోన్స్' అంటారు. వాటి నుంచి దసలి తయారవుతాయి.

## పేరు రావాలన్నా పోవాలన్నా మీదే బాధ్యత



**హైదరాబాద్:** పోలీసు శాఖకు మంచి పేరు రావాలన్నా.. ఉన్న పేరు పోవాలన్నా.. ఠాణాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో/ఇన్‌స్పెక్టర్)ల పనితీరే కీలకమని డీజీపీ జితేందర్ అభిప్రాయపడ్డారు. గడిచిన కొన్ని రోజులుగా విడతల వారీగా ఎస్‌హెచ్‌వోలతో భేటీ అవుతున్న డీజీపీ..60 మంది ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై, వారికి దిశానిర్దేశం చేశారు. 'ఇండియా జస్టిస్-2025' నివేదికలో పోలీసింగ్ విభాగంలో తెలంగాణ పోలీసులు తొలిస్థానంలో ఉన్నారని, ఈ ఘనత వెనక సమష్టి కృషి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గౌరవాన్ని కాపాడుకోవాలంటే.. పనితీరు మరింత మెరుపడాలని సూచించారు. సమావేశంలో అదనపు డీజీపీ(శాంతిభద్రతలు) మహేశ్ భగవత్, సీనియర్ ఐపీఎస్‌లు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బాలినేని ఆపరేషన్ ఆకర్ష్ జనసేనలోకి కీలక వైసీపీ నేత



**అమరావతి:**వైసీపీ నుంచి జనసేనలోకి వెళ్లిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆపరేషన్ ఆకర్ష్ వేగవంతం చేశారు. వైసీపీలో అసంతృప్త నేతలపై ఫోకస్ చేస్తున్న బాలినేని.. జనసేన బలోపేతమే లక్ష్యంగా వారిని పార్టీలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో వైసీపీలోని ఓ కీలక నేతతో మంతనాలు సాగిస్తున్నారని, ఆయన కూడా జనసేనలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. గత ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతోపాటు పార్టీకి భవిష్యత్తు లేదన్న అంచనాతో కందుకూరు మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి వైసీపీకి బైబై చెప్పేస్తారని టాక్ వినిపిస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారవుతోంది. కీలక నేతలు ఒక్కొక్కరుగా వైదొలగుతుండటంతో పరిస్థితి మరింత దిగజారుతోందని అంటున్నారు. ప్రధానంగా వైసీపీ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లిన నేతలు.. అక్కడ తమ ప్రాబల్యం పెంచుకునేందుకు ఇతర నేతలను పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. గతంలో వైసీపీలో కీలకంగా పనిచేసిన మాజీ మంత్రి బాలినేని ఈ కోవలో అందరికంటే ముందున్నట్లు ప్రచారం జరుగుతోంది. జనసేనలో చేరినప్పుడే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీని ఖాళీ చేస్తానని ఆయన ప్రకటన చేశారు.ఇప్పుడు ఆ దిశగా అడుగులేస్తూ కందుకూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డిని జనసేనలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెబుతున్నారు.ప్రకాశం జిల్లాకు చెందిన మహీధర్ రెడ్డి సీనియర్ నేత. 1989లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన 2014 వరకు కాంగ్రెస్ లో కొనసాగారు. 2014లో వైసీపీలో చేరిన ఆయన కందుకూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019లో వైసీపీ టికెట్ ఇవ్వకపోవడంతో పోటీకి దూరంగా ఉండిపోయారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రమంత్రిగా పనిచేసిన మహీధర్ రెడ్డి శాసనసభ్యుడిగా సేవలందించారు.

## టీజీఎస్ఆర్టీసీలో 3వేలకుపైగా ఉద్యోగాలు



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భారీగా ఉద్యోగాల భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.. త్వరలోనే నోటిఫికేషన్ వేయడంతోపాటు సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని మంత్రి పొన్నం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తద్వారా ఆర్టీసీలో మహాలక్ష్మి ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి పొన్నం తెలిపారు. అంతేగాక, మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామన్నారు.ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధమైందని మంత్రి పొన్నం తెలిపారు. మొత్తం 3,038 ఉద్యోగాల్లో 2,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) పోస్టులు, 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) పోస్టులు, 11 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) పోస్టులు, 6 అకౌంట్ ఆఫీసర్స్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు ఉన్నాయని వివరించారు.ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్నం పునరుద్ఘాటించారు.

## ఇండియాకు వచ్చేస్తానంటున్న ఎలన్ మస్క్



**అమెరికా:**టెస్లా , స్పేస్ ఎక్స్ సీఈవో ఎలోన్ మస్క్ భారతదేశాన్ని సందర్శించడానికి తన ఆసక్తిని వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో టెక్నాలజీ , ఆవిష్కరణలలో సహకారం గురించి చర్చించారు. ఈ ఫోన్ సంభాషణ భారతదేశంలో మస్క్ యొక్క వ్యాపార సామ్రాజ్యంతోపాటు పెట్టుబడుల గురించి ఊహాగానాలకు దారితీసింది.మస్క్ తన ఖాతాలో భారతదేశాన్ని సందర్శించడానికి ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది దేశం పట్ల ఆయన ఆసక్తిని సూచిస్తుంది. మోదీతో మస్క్ యొక్క చర్చలు సాంకేతికత ఆవిష్కరణలపై దృష్టి సారించాయి. ఇది కొత్త వ్యాపార భాగస్వామ్యాలను సూచిస్తుంది. మోదీ కూడా ప్రతిస్పందించారు. సాంకేతికత, ఆవిష్కరణలలో అమెరికాతో భారతదేశం యొక్క భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతను నొక్కి చెప్పారు.డోనాల్డ్ ట్రంప్ పరిపాలనలో మస్క్ యొక్క ప్రభావవంతమైన పాత్ర ఈ చర్చలకు రాజకీయ ప్రాముఖ్యతను జోడిస్తుంది. భారతదేశంలో టెస్లా కార్ల తయారీ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా భారీ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

## ట్రంప్ నువ్వేమైనా రాజువా 3 నెలల్లో రెండోసారి వీధుల్లోకి ప్రజలు



**అమెరికా:**సరిగ్గా మూడు నెలల కిందట మొదలైంది ట్రంప్ ఈ కాలంలో ప్రపంచమంతా వణికి 'పోతోంది.. అమెరికా మాత్రం భగ్గుమంటోంది. స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇచ్చే అమెరికన్లు మళ్లీ వీధుల్లోకి వచ్చారు.. గత నెలలో ఇలానే ఒకసారి ఆర్థిక రాజధాని న్యూయార్క్ నుంచి ఆ చివరన ఉండే అలాస్కా వరకు అమెరికన్లు ట్రంప్ నకు వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. మళ్లీ అదే తీరున నిరసనలు చేపట్టారు.టీకీమాటికీ టారిఫ్ లు.. అదే పనిగా తీవ్ర వ్యాఖ్యలు.. ప్రత్యర్థులపై ఆగ్రహం.. వివిధ దేశాలతో తగాదాలు.. ఇదీ ట్రంప్ మూడు నెలల పాలన.. ఏదో దేశాన్ని ఉద్ధరిస్తానని అనుకుని మళ్లీ పట్టం కడితే ట్రంప్ గొడవలు తేవడం తప్ప చేసిందేమీ లేదనే అభిప్రాయంతో ఉన్నారు అమెరికన్లు.మరో హ్యాండ్సాఫ్..ఇటీవల ట్రంప్ నకు వ్యతిరేకంగా అమెరికన్లు చేపట్టిన నిరసనల్లో'హ్యాండ్సాఫ్' అంటూ నినదించారు. ఒకవిధంగా చెప్పాలంటే అమెరికాలో రిపబ్లికన్ల పాలనలో జరిగిన అతి పెద్ద నిరసన ఇదే అంటారు. ఇప్పుడు మరో హ్యాండ్సాఫ్ కు దిగారు ప్రజలు. అప్పటిలాగానే వీధుల్లోకి వచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ట్రంప్ నకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.ఇప్పుడు రాజులు ఎవరూ లేరు..ట్రంప్ నకు వ్యతిరేకంగా కొంతకాలం కిందట హ్యాండ్సాఫ్ అంటూ నినదించిన అమెరికన్లు ఇప్పుడు 'అమెరికా రాజులు ఎవరూ లేరు' అంటూ న్యూయార్క్ సెంట్రల్ లైబ్రరీ ఎదుట గుమిగూడారు. అంతేకాదు.. 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి' అంటూ నినాదాలు చేశారు.

## బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని ఢీ కొన్న టెంపో..



**బెంగళూరు:**బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆగి ఉన్న ఇండిగో విమానాన్ని టెంపో ట్రావెలర్‌ను ఢీకొట్టింది. శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. బెంగళూరు విమానాశ్రయ ప్రతినిధి మాట్లాడుతూ, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీకి చెందిన టెంపో ట్రావెలర్ నియంత్రణ కోల్పోయి విమానాన్ని ఢీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో టెంపో ట్రావెలర్ డ్రైవర్ గాయాలపాలవడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు అధికారులు. ఇంజిన్ తనిఖీ కోసం విమానాన్ని ఆల్ఫా పార్కింగ్ బే 71 వద్ద నిలిపి ఉండగా ఈ ప్రమాదం జరిగింది.డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని.. దీనిపై దర్యాప్తు ప్రారంభించామని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో టెంపో ట్రావెలర్ ఆగి ఉన్న ఇండిగో విమానం కింద భాగాన్ని ఢీకొట్టింది. సిబ్బందిని దించుతున్నప్పుడు ప్రయాణికుడు నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇంజిన్ నిర్వహణ కోసం విమానాన్ని ఆల్ఫా పార్కింగ్ బే 71 వద్ద నిలిపి ఉంచారు.

# తిరుమలలో తృటిలో తప్పిన భారీ ప్రమాదం



**తిరుమల:** తిరుమలలో భారీ ప్రమాదం తృటిలో తప్పింది. శ్రీనివాసుడి దర్శనం కోసం తిరుమలకు వెళ్తోన్న ఓ కారులో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే కారు మొత్తం వ్యాపించాయి.

ఈ ఘటనలో కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేశారు.రెండవ ఘాట్ రోడ్డులో ఈ ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా రావులపాలేనికి చెందిన భక్తులు కారులో తిరుమలకు బయలుదేరారు. ఈ ఉదయం కారు తిరుమల అలిపిరి టోల్ గేట్ దాటుకుని రెండో ఘాట్ రోడ్డులోకి ప్రవేశించింది. భాష్యంగార్ల సన్నిధి మలుపు వద్ద ఉన్నట్టుండి కారు అగ్నిప్రమాదానికి గురైంది. కారులో మంటలు చెలరేగాయి.వెంటనే డ్రైవర్ అప్రమత్తం అయ్యాడు. కారును రోడ్డు పక్కకు నిలిపివేశాడు. ప్రయాణికులు కారు దిగి దూరంగా వెళ్లిపోయారు. కారు మొత్తం దగ్ధమైంది. ఈ విషయం తెలిసిన వెంటనే ఘాట్ రోడ్డు సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు. మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది.రెండు రోజుల వ్యవధిలో తిరుమలలో రెండు కార్లు అగ్నికీలల మధ్య చిక్కుకోవడం ఇది రెండోసారి. ఈ నెల 18వ తేదీన తిరుమలలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ కారు దగ్ధమైంది. కౌస్తుభం అతిథిగృహం పార్కింగ్ ప్రదేశంలో ఈ ఘటన సంభవించింది. కౌస్తుభం పార్కింగ్ స్థలంలో నిలిపివుంచి డస్టర్ కారుకు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి.ఆ సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఒంగోలు నుంచి తిరుమలకి వచ్చిన భక్తులు.. కారులో నుంచి పొగ రావడాన్ని గుర్తించారు. వెంటనే కిందికి దిగి బయటికి వెళ్లారు. దీనితో ప్రమాదం తప్పినట్టయింది. కారు ఇంజిన్, ముందు భాగం మొత్తం మంటల బారిన పడింది. పూర్తిగా దగ్ధమైంది. అందులో ఉన్న భక్తులు కారు వెనుక భాగం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

# తిరుమల పై టీటీడీ కీలక నిర్ణయం

**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. శనివారం నాడు 78,821 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 33,568 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.36 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. కృష్ణ తేజ అతిథిగృహంవరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్ మెరుగైన వసతులు కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. దీన్ని పునర్వ్యవస్థీకరించాలని భావిస్తోంది. ఈ క్రమంలో- ప్రస్తుత సీఆర్ఓ కార్యకలాపాలు, అక్కడి పని చేస్తోన్న సిబ్బంది సంఖ్య, ఇతర అంశాలపై కార్యనిర్వహణాధికారి జే శ్యామల రావు, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్ష నిర్వహించారు.తిరుమలలో భక్తులకు వసతి, దర్శన టికెట్లు, ఇతర అవసరమైన సేవలను



అందించడంలో ప్రధాన కేంద్రంగా పనిచేస్తోంది.. ఈ సీఆర్ఓ. రద్దీ సమయంలో సీఆర్వోకు భక్తులు పోటెత్తుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో భక్తులకు సకాలంలో సేవలు అందట్లేదనే ఫిర్యాదులు ఈ మధ్యకాలంలో అధికంగా అందుతున్నాయి.దశాబ్దాల కిందట అప్పటి భక్తుల సంఖ్యకు అనుగుణంగా సీఆర్ఓ భవనం నిర్మితమైంది. ఇప్పుడు రోజురోజుకీ పెరిగిపోతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా అక్కడ సౌకర్యాలు, వసతులు ఉండట్లేదు. ఫలితంగా భక్తులకు గదులు, దర్శనం టికెట్ల కేటాయింపుల్లో జాప్యం ఏర్పడుతోంది.ఈ సవాళ్లను ఎదుర్కొనడానికి- విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు చెందిన ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్ డాక్టర్ జీ కార్తీక్.. ఓ ప్రణాళికను రూపొందించారు. సమీక్షా సమావేశం సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను ఈఓ, ఏఈఓ, ఇతర అధికారులకు వివరించారు.భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, అక్కడున్న పరిమిత స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, సీఆర్ఓ, పీఏసీ 1 ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై పలు ప్రతిపాదనలను అధికారుల ముందు ఉంచారు. ఈ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక తిరుమల ఏడుకొండల ఆధ్యాత్మిక మహత్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తూ రూపొందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ ప్రత్యేక క్యూ లైన్లు, భక్తులు వేచి ఉండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ ప్రణాళిక టీటీడీ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా కూడా ఉండాలని సూచించారు. ప్రస్తుత రద్దీ పరిస్థితులను చక్కదిద్దడం, కొన్ని దశాబ్దాలుగా ఉన్న భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ఈఓ స్పష్టం చేశారు.

# ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల




**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. నిరుద్యోగులకు శుభవార్త తెలియజేసింది. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తూ వస్తోన్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది.దరఖాస్తులను దాఖలు చేయడానికి అభ్యర్థులు ఆయా వెబ్‌సైట్‌లను సందర్శించాలి. కొత్త యూజర్లు తప్పనిసరిగా యూజర్ ఐడీని క్రియేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం అందులో సూచించిన ఫామ్‌ను నింపాలి. అది భర్తీ చేసిన తరువాత వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ అందుతుంది.యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ అందిన తరువాత 2025 అప్లికేషన్ ఫామ్‌లో సూచించిన ప్రొఫైల్‌లో తమ పూర్తి వివరాలను పొందుపరచాలి. ఫొటో తప్పనిసరి. దీనితో సెక్షన్ 1 పూర్తి అయినట్టవుతుంది. ఆ తరువాత సెక్షన్ 2లోకి వెళ్లాలి. సెక్షన్ 2లో అభ్యర్థులు తమ అకడమిక్, విద్యార్హతలను పొందుపరచాలి. 4 నుంచి 10వ తరగతి వరకు ఏ జిల్లాల్లో చదివారో అందులో క్షుణ్ణంగా వివరించాలి. అండర్ గ్రాడ్యుయేట్ అయితే- అక్కడ చూపించిన యూజీ అనే బటన్ ప్రెస్ చేయాలి. దీని తరువాత వివరాలను అందులో మెన్షన్ చేయాలి. దరఖాస్తు ప్రక్రియ పూర్తి కావడానికి ఇది అవసరం. అదనపు అర్హతలు ఏవైనా ఉంటే ఇందులో స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. దీనితో దరఖాస్తు ఫామ్ పూర్తిగా నింపినట్టవుతుంది. సబ్మిట్ బటన్ నొక్కడానికి ముందు తాము అందజేసిన వివరాలన్నింటినీ అభ్యర్థులు సరి చూసుకోవాలి. ఏవైనా తప్పులు ఉంటే అక్కడే ఎడిట్ చేసుకోవచ్చు. అనంతరం చెక్ బాక్సులను టిక్ చేయాలి.ఆ తరువాత సెక్షన్ 3 ఓపెన్ అవుతుంది. ఇందులో- అభ్యర్థులు తమ జిల్లా, జోన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ జిల్లాల్లో, ఏ సబ్జెక్టులో ఎన్ని డీఎస్సీ పోస్టులు ఉన్నాయనేది ఇక్కడ చూడొచ్చు. పరీక్షా కేంద్రాన్ని ఇక్కడే సెలెక్ట్ చేసుకోవచ్చు.

# దారుణంగా హింసించారు జగన్ ప్రభుత్వం వెయ్యిరెట్లు బెటర్

**గోదావరి జిల్లా :**పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి.. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఆయన మరణంపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరిపించాలనే డిమాండ్ ఊపందు కుంటోంది. ఆయన హత్యకు గురై ఉండొచ్చనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.తూర్పు గోదావరి జిల్లా చాగల్లులో క్రైస్తవ మహాసభలకు హాజరు కావడానికి బుల్లెట్‌పై రాజమండ్రికి బయలుదేరిన ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి రాజమండ్రి సమీపంలోని కొంతమూరు వద్ద రోడ్డు పక్కన ఆయన మృతదేహాన్ని గుర్తించారు.ప్రవీణ్ శరీరంపై గాయాలు ఉండటం, బలమైన వస్తువులతో కొట్టినట్టు కనిపించడం వల్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులెవరైనా ఆయనను హత్య చేసి, రోడ్డు ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేసి ఉండొచ్చంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి.పాస్టర్ ప్రవీణ్ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే అటు క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు కూడా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు అప్పట్లో. దీనిపై రాష్ట్ర



ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాల్సిన అవసరం ఉందంటూ డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ మృతి ఉదంతం.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనడానికి నిలువెత్తు నిదర్శనమంటూ విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారా లోకేష్.. పాస్టర్ ప్రవీణ్ మృతిపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరిణామాలన్నింటిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది. ప్రవీణ్‌ది రోడ్డుప్రమాదమేనంటూ పోలీసులు నిర్ధారించారు.

ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణించలేదని, అయనది హత్యేనంటూ పలువురు క్రైస్తవు సంఘాల ప్రతినిధులు ఆరోపించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు-దివాన్ చెరువు రోడ్డులో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.అమలాపురం లోక్‌సభ మాజీ సభ్యుడు జీవీ హర్షకుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం వేలాది మంది క్రైస్తవులు ప్రవీణ్ మరణించిన స్థలానికి ర్యాలీగా చేరుకున్నారు. ఆయన ఫొటోకు నివాళి అర్పించారు. హర్షకుమార్, ఆయన కుమారుడు జీవీ శ్రీరాజ్‌తో పాటు ఏపీ, తెలంగాణకు చెందిన పలు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తుండగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. హర్షకుమార్‌తో పాటు పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టును అడ్డుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులను ప్రతిఘటించారు. వారితో వాగ్వివాదానికి దిగారు.

# తిరుమలలో భక్తులు ఆ పనులు మానుకోవాలి



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. శుక్రవారం నాడు 58,519 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 30,360 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.27 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ట్రావెలర్స్ బంగళా వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్‌లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తోన్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**-వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**
**-ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో**



**/చేర్యాల, జనగామ:**ఉచిత కంటి వైద్య శిభిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం అనేది చాలా గొప్ప కార్యక్రమం గతంలో కెసిఆర్ ఎర్రవెల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి చాలామంది వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు ఈ కార్యక్రమం భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద కళ్ళను స్క్రీనింగ్ చేసిన కార్యక్రమం కంటి వెలుగు అని అన్నారు అరవై ఏళ్లు పైబడిన వారు తమ జీవితం సాఫీగా ముందుకు సాగాలంటే వారి పని వారు చేసుకోవాలంటే కళ్ళు బాగుండాలి వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయించాలని బొంగు రాజేందర్ రెడ్డి చాలా చక్కని కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండలం నుండి రెండు వందల యాభై, మందికి డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించారు వారికీ కావలసిన మాత్రలు అందించారు అందులో ఎనబయ్ ఐదు, మందికి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు పరీక్షించి చెప్పారు వారికిని దగ్గరుండి హైదరాబాద్ తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించే బాధ్యత మన బొంగు రాజేందర్ రెడ్డి తీసుకుంటున్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారికి మీ తరఫున నా తరఫున మరియు వారికి సహకరిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఏపీ సీఎం జన్మదిన సందర్భంగా ఆలయంలో అర్చన చేయించిన రెడ్డివారి గురవారెడ్డి...

**ఏర్పేడు మండలం..:** ఆదివారం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణ కర్త నవ్యాంధ్ర నిర్మాత అమరావతి సృష్టికర్త అయినటువంటి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి లోని సూర్య భగవాన్ ఆలయం నందు ఆదివారం వారి అత్యంత ప్రసిద్ధమైన రోజు ఆయన సందర్భంగా ఈరోజు పెద్దలు నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేక అభిషేకము ప్రత్యేక పూజా కార్యక్రమాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం శ్రీకాళహస్తిలో ప్రసిద్ధి చెందినటువంటి ఈశ్వర ఆలయం నందు రాష్ట్ర అధికార రెడ్డి వారి గురువారెడ్డి ఆధ్వర్యంలోప్రత్యేకంగా నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేకంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించి మృత్యుంజయ వద్దా చంద్రబాబు నాయుడు అన్ని విధాల శ్రేయస్సు కలగాలని ఈ జన్మదినం వారికి మంచి జరగాలని రాష్ట్రానికి వారి ద్వారా



మంచి జరగాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు గుమ్మడిపూడి దశరదాచారి సీనియర్ నాయకులు పేట బాలాజీ రెడ్డి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య పట్టణ కార్యనిర్వక కార్యదర్శి వజ్రం కిషోర్ పార్టీ నాయకులు చంద్ర రెడ్డి



సోమశేఖర్ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ యొక్క శ్రీకాళహస్తీషుడు జ్ఞాన ప్రసూన నంబ ఆశీస్సులు సూర్య భగవానుని దీవెనలు చంద్రబాబు నాయుడు ఉండాలని మనసారా కోరుకున్నారు

## సత్తుపల్లి డిస్పెన్సరీనీ ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి

**బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్..**

**సత్తుపల్లి ఏప్రిల్ 20:**సింగరేణి స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని సందర్శించిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు. డిస్పెన్సరీ ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని తీగల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరిని ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల



ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా డిస్పెన్సరీలో మరియు సంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్ , డిస్పెన్సరీ స్టాఫ్ బైక్ షెడ్ , మ్యాన్ పవర్ , స్టాఫ్ నర్స్,స్కావెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు. సత్తుపల్లిలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్. పి మరియు సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.సంబంధిత సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ), నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ), కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , అశోక్ , సతీష్ , ప్రమీల ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## యదేచ్ఛగా తరలిపోతున్న..పట్టించుకునే అధికారులే కరువయ్యారు...

**ఇసుకను తోడేస్తున్నారు**
**రాత్రి పగలు తేడా లేకుండా**
**జెసిబి లతో తెల్ల బంగారాన్ని తోడేస్తున్నారు.**

. **శ్రీకాళహస్తి నియోజకవర్గం:** రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఫ్రీ అని చెప్పడంతో అడ్డు అదుపు లేకుండా తరలిస్తున్నారు. నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవడానికి ఇసుకను అధిక డబ్బుల తో కొనలేకపోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఇసుక ఫ్రీ పాలసీని తీసుకొచ్చారు. ఇదే అదునుగా చూస్తున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం లో తెలుగు తమ్ముళ్లు రాత్రి పగలు తేడా లేకుండా జెసిబి లతో టిప్పర్లు, ట్రాక్టర్లకు నింపి తరలిస్తున్నారు. ఒక్క కాళహస్తి నియోజకవర్గమే కాదండోయ్ పక్కన ఉన్న సత్యవేడు నియోజకవర్గం లో కూడా ఇదే తంత



జరుగుతుందని సమాచారం. కూలీలతో ట్రాక్టర్లకు ఇసుకను నింపుకొని తన సొంత నియోజకవర్గంలో గృహాలు నిర్మించు కున్న వారికి ఇసుకను తోలాలి. అలాకాకుండా ఏకంగా జెసిబి లు హిటాచీలు పెట్టి తరలిస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో నిజంగా ఈ ఇసకాసుల వెనక



ఓ బడా నాయకుడు ఉన్నాడననే సందేహాలు మెండుగా ఉన్నాయి. అని ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని ముసిలిపేడు బ్రిడ్జి దగ్గర నుంచి సుబ్బానాయుడు కండ్రి వరకు ప్రతిరోజు జెసిబి తో ఇసుకను తోడుస్తూ స్థానిక బడా నాయకులు పేర్లు చెప్పుకుంటున్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న....

## ఎమ్మెల్యే పులివర్తి నాని...



**తిరుపతి జిల్లా.:**చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు. భాకారపేటలో ఎస్.వి ఆటో యూనియన్ డ్రైవర్ల నిర్వహించిన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే యర్రావారిపాలెం మండలం ఉదయమాణిక్యం గ్రామంలో నిర్వహించిన నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు మహిళలు.ముందుగా ఉదయమాణిక్యం గ్రామంలోని శివాలయంలో చంద్రబాబు నాయుడు పేరిట జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని , కూటమి నాయకులు.భారీ కేక్ ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు



,మహిళలకు పంచి పెట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూస్తూ ఎమ్మెల్యేగా నేను ఏ అభివృద్ధి కార్యక్రమం గూర్చి అడిగినా లేదు అనకుండా అనుమతులను మంజూరు చేస్తున్నారని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గం పైన ఆయనకు ఉన్నటువంటి ప్రేమ అటువంటిదని అన్నారు. యర్రావారిపాల్యం మండలం ఉదయమాణిక్యం గ్రామంలోని శివాలయంలో చంద్రబాబు నాయుడు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘంగా 40 ఏళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఇబ్బందులు, రాష్ట్ర ప్రజల కోసం ,వారి అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే మహోన్నత వ్యక్తి మన నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని నిరంతరం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడు తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిస్తూ ఉద్యోగ భృతి కల్పిస్తూ ముందు చూపుతో వెళ్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ 2047 ను పెట్టీ దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి ఒక ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో అత్యాధునిక సాంకేతిక తను పి-4 విధానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## సియోను చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 20:**చేగుంట మండలం పొలంపల్లి సియోను చర్చిలో దైవజనులు పాస్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. దేవాలయంలో ఫాదర్ రాజశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ వాక్యాన్ని బోధిస్తూ నేడు ఏసు క్రీస్తు సమాధి నుంచి సజీవుడై పునరుత్థానం చెందిన దినం అని, హింస ద్వేషాలు మరణాన్ని ఇస్తాయి, ప్రేమా, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయని, ఇది నిరూపించడానికె సమాధి నుంచి సజీవుడై తిరిగి వచ్చాడు క్రీస్తు అని అన్నారు. అనంతరం చర్చిలో ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో బ్లెస్సీ సీయోను, ప్రార్థన మందిరం సంఘ పెద్ద బోయోజ్, పీటర్, లాజర్, ఇస్కాక్, జోసెఫ్, యాకూబ్, ఆకుల నరేష్, పౌలు,నేహెమ్య, బన్నీ, విష్ణు, తేజ, విన్ను, అభి, జై, నిస్సి, రూధీర్, యూదా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

## తిరుమలగిరి మండల పద్మశాలి నూతన కార్యవర్గ ఎన్నిక

. **తిరుమలగిరి:** తేదీ 19 4 2025 శనివారం తిరుమలగిరి పట్టణపద్మశాలి సంఘ భవనం వద్ద పద్మశాలి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనఅధ్యక్షుడు తుమ్మ చంద్రమౌళి ఉపాధ్యక్షులుగా మూడ వెంకన్న యెల్ల మల్లయ్య పొన్నం విజయ్ కుమార్ ప్రధానకార్యదర్శి చింతకింది సోమనారాయణ సహాయ కార్యదర్శులుగా బేతు ప్రవీణ్ గంజి ప్రవీణ్ కోశాధికారిగా మద్దూరి శేషగిరి కార్యవర్గ సభ్యులుగా జెల్ల కొండయ్య మెతుకు ఉపేందర్ వెంకటేశ్వర్లు మిరియాల సోమేష్ దోర్నాల రామకృష్ణ సోమేష్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు సభ్యులు పాల్గొనడం జరిగింది





## ఈస్టర్ పండుగ వేడుకలు

**-చాప్ట గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు**
**-పాల్గొన్న వారు రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్**



**నారాయణఖేడ్:**నారాయణఖేడ్ నియోజకవర్గం చాప్ట గ్రామంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు నిర్వహించారు. యేసు క్రీస్తు వారు మానవాళి పాప పరిహారం నిమిత్తం సిలువ వేయబడి తిరిగి మూడవ రోజు నాడు తిరిగి లేచాడు అని క్రైస్తవులు ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆయన శుక్రవారం నాడు సిలువ వేయబడి శనివారం నాడు సమాధిలో ఉంచబడి ఆదివారం ఉదయం ముడున్నర గంటల సమయం లో సమాధిలో నుండి తిరిగి పునరుతానుడై లేపబడేను అందు నిమిత్తం ఈస్టర్ పండుగను నిర్వహించు కొంటారు. ఈ పండుగ కార్యక్రమంలో సంఘకాపరి జేమ్స్ , డైరెక్టర్ ప్రకాష్, యంగ్ ఇండియన్ యూత్ అసోసియేషన్ వారు , సంఘపెద్దలు, యువకులు , మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో అన్నం, నీళ్ల బాటిల్ పంచిన సంద్రుగు శ్రీకాంత్

**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 19:** దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట లో ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ దగ్గరి కి వచ్చి అనంతరం అక్కడనుండి ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు, గాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంద్రగు శ్రీకాంత్ పోలి హోరా (అన్నం ),నీళ్ల బాటిల్స్ లను, బాటసారులకు, అందించడం జరిగింది,ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సంద్రుగు శ్రీకాంత్,మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ మొజామిల్, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్,బాలిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సమొద్దీన్, సాయికుమార్ గౌడ్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, శ్రీకాంత్, రాంపూర్ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, అయిత పరంజ్యోతి, వెంగల్ రావు, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి..



. **ఏర్పేడు మండలం..:**శ్రీకాళహస్తి నియోజకవర్గం,ఏర్పేడు మండలం,రాజులపాలెం గ్రామానికి చెందిన మస్తాన్ నాయుడు కుమార్తె గీతికా సాయి మరియు గౌతం వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఏర్పేడు మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో కిరణ్ నాయుడు, సురేష్ నాయుడు, మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్,నియోజవర్గ యువత అధ్యక్షుడు శ్రీవారి సురేష్,రాజేష్, సూర్య రెడ్డి,కేసీఆర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎవరైతే ఆకలికి,ఓపిక తట్టుకుంటారో వారే భగవత్ ధ్యానం చేస్తారు

## :-లాడేగావ్ ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత




**జుక్కల్: ఏప్రిల్ 20,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లాడేగావ్ గ్రామంలో శనివారం రాత్రి ప్రవచన కార్యక్రమంలో భాగంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి %డ% దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి వారిని మహిళలు నిండు కాలేశములతో డప్పు చెప్పుచప్పుళ్ళ మధ్య ఘన స్వాగతం పలికారు. ప్రవచన కార్యక్రమంలో అక్క మాదేవి గురుంచి చెప్పు..అక్కమహాదేవి మహాభక్తురాలే కాదు... గొప్ప రచయిత్రి కూడా. కన్నడలో ఆమె 400లకు పైగా వచనాలు రాసినట్లు గుర్తించారు. ప్రతి వచనంలోనూ 'చెన్న మల్లికార్జునా!' అనే మకుటం కనిపించడం వల్లే అవి అక్కమహాదేవి రాసిన వచనాలుగా భావిస్తున్నారు. ఆమె వచనాలలో శివుని పట్ల ఆరాధన, ఈ ప్రకృతి పట్ల నమ్మకం, ఐహిక సుఖాల పట్ల వైరాగ్యం స్పష్టంగా కనిపిస్తాయి. వీటిలో ఆధ్యాత్మిక రహస్యాలను చెప్పే గూఢార్థాలు కూడా ఉన్నాయని నమ్ముతారు. కన్నడలో ఈమెని తొలి రచయిత్రిగా భావించేవారూ లేకపోలేదు. అక్కమహాదేవి రాసిన వచనాలను తెలుగులోకి కూడా అనువదించారు. దొరికితే తప్పకుండా చదవండి. అందులో అరుదైన ఆణిముత్యాలు ఎన్నో కనిపిస్తాయి. మచ్చుకి ఒక వచనం ఇదిగో.... మట్టిపెల్లలవలె కరిగికరిగి, ఇసుకదిబ్బలవలె జరిగి కలలో కలవరపడి నేను వెరగొందిగి అవములో నిప్పువలె చుట్టిచుట్టి కందితిని ఆపదలో ఆప్తులనెవరిని కాన వెదకి కానని తనువును, కలసిన కూడని సుఖమును నాకు కరుణించుమో చెన్నమల్లికార్జునా..అక్కమహాదేవి. ఈ పేరు వినగానే శ్రీశైలంలో ఆమె పేరు మీదుగా ఉన్న ఒక గుహ గుర్తుకువస్తుంది. విశాలమైన ఆ గుహలో ఆమె సుదీర్ఘకాలం తపస్సు చేసుకుందని చెబుతారు. కానీ అక్కమహాదేవి కేవలం ఒక భక్తురాలు మాత్రమే కాదు. సమాజాన్ని ధిక్కరించిన ఒక విప్లవకారిణి. భక్తి ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిన రచయిత్రి. ఆ పరమేశ్వరుని తన భర్తగా భావించిన భక్తురాలు. అక్క అన్న పేరు నిజానికి ఒక బిరుదు మాత్రమే. ఈ భక్తురాలి అసలు పేరు మహాదేవి. శివభక్తులైన ఆమె తల్లిదండ్రులు ఆమెను సాక్షాత్తూ ఆ పార్వతీదేవి అవతారంగా భావించారు. అందుకనే ఆమెకు మహాదేవి అన్న పేరు పెట్టారు. నిజంగానే పార్వతీదేవి పుట్టిందా అన్నట్లు మహాదేవి మొహం తేజస్సుతో వెలిగిపోతూ ఉండేదట. దానికి తోడు నిత్యం శివపంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ తనదైన లోకంలో ఉండేదట. మహాదేవి పుట్టిన ఊరు కర్ణాటకలోని ఉడుతడి అనే చిన్న గ్రామం. ఒకసారి ఆ రాజ్యాన్ని ఏలే కౌశికుడు అనే రాజు గ్రామపర్యటనకు వెళ్లాడు. అక్కడ అందరితో పాటుగా రాజుగారి ఊరేగింపును చూస్తూ నిల్చొన్న మహాదేవిని చూసి రాజు మనసు పారేసుకున్నాడు. వివాహం చేసుకుంటే ఆమెనే చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. కానీ మహాదేవి మనసు అప్పటికే పరమేశ్వరుని మీద లగ్నమైపోయింది.అలాగని రాజుగారి మాట కాదంటే తన కుటుంబానికి కష్టాలు తప్పవు. అందుకని మహాదేవిఒక మూడు షరతులతో రాజుగారిని వివాహం చేసుకోవడానికి ఒప్పుకున్నదట. ఆ పరమేశ్వరుని తనకు తోచిన రీతిలో, తోచినంతసేపు ధ్యానించుకోవచ్చునన్నది ఆ షరతులలో ఒకటి. అక్కమహాదేవి షరతులకు లోబడి రాజుగారు ఆమెను వివాహం చేసుకున్నారు. కానీ అనతికాలంలోనే ఆమె షరతులను అతిక్రమించాడు. దాంతో ఆమె కట్టుబట్టలతో రాజమందిరం నుంచి బయటకు వచ్చేశారు. తర్వాత కర్ణాటకలో వీరశైవానికి కేంద్రంగా ఉన్న కళ్యాణ్కు చేరుకున్నారు. అప్పటికే అక్కడ బసవేశ్వరుడు, అల్లమ ప్రభువు వంటి ప్రముఖులు ప్రజలందరినీ భక్తిబాటలో నడిపిస్తున్నారు. అలాంటి పండితులందరూ ప్రవచనాలు చేసేందుకు, తమ వాదనలు వినిపించేందుకు అక్కడ అనుభవ మండపం పేరుతో ఒక వేదిక ఉండేది. మహాదేవి ఆ అనుభవ మండపాన్ని చేరుకుని... శివుని మీద తనకి ఉన్న అభిప్రాయాలు, అనుభూతులను పంచుకున్నారు. మహాదేవి వాదనాపటిమను, పాండిత్యాన్ని చూసి ఆశ్చర్యపోయిన పెద్దలంతా ఆమెకు 'అక్క' అన్న బిరుదుని అందించారు. అలా మహాదేవి కాస్తా అక్కమహాదేవిగా మారింది. ఎవరైతే ఆకలికి తట్టుకుంటారో,ఎవరికైతే ఓపిక ఉంటాదో వారు భగవత్ ధ్యానం చేస్తారు. భగవంతునికి ధ్యానం ఎవరైతే చేస్తారో వారికి పుణ్యం లభిస్తుంది. తల్లితండ్రులతో ప్రేమ తో ఉండండి. వారికీ పిడికెడంత అన్నం పెట్టండి. అనంతరం భక్తులందరికి అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో లాడేగావ్ గ్రామస్తులు చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామ భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# బెజ్జూర్ మండలంలో పురుగుల మందు తాగి సుంకరి లక్ష్మి మృతి



**బెజ్జూర్:ఏప్రిల్ 20,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలకేంద్రానికి చెందిన సుంకరి లక్ష్మి వయసు 58సం "లు కుటుంబ కలహాల కారణంగా నిన్న రాత్రి 8-30నిమిషాలకు (గంటలకు)పురుగుల మందు తాగగా, కుటుంబ సభ్యులు 108అంబులెన్సు ద్వారా కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో చనిపోయినట్లుడాక్టర్లు ధ్రువీకరించారు. ఇట్టి విషయంపై మృతురాలి భర్త సుంకరి పురుషోత్తం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనిఎస్సై కొట్టె ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# మీనాక్షి నటరాజన్ కి ఇప్పటికైనా జ్ఞానోదయం కలిగింది.

## కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా ఆర్ఎస్ఎస్ బాటలో నడవాలని చెప్పినందుకు ధన్యవాదాలు.




**వర్ధన్నపేట ప్రతినిధి: ఏప్రిల్ 20,** వరంగల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి.వర్ధన్నపేట. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరుక్కున్న కాంగ్రెస్ అగ్ర నాయకులు అయిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఈ డి విచారిస్తున్న సమయంలో ఈ డిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఎలాగైతే పనిచేస్తున్నారో ఆ విధంగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునివ్వడం ఆర్ఎస్ఎస్ గొప్పతనాన్ని ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పనితనాన్ని ఆమె ఒప్పుకున్నట్టు అయిందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ జిల్లా మండల అధ్యక్షులు కిందిస్థాయి నాయకులు కార్యకర్తలను వేసవికాలంలో ఆర్ఎస్ఎస్ నిర్వహించబోయే ప్రాథమిక శిక్ష వర్గ కార్యక్రమానికి పంపిస్తే వారందరికీ దేశం కోసం - ధర్మం కోసం ఎలా పని చేయాలో ఆర్ఎస్ఎస్ ప్రచారకర్తలు వారికి నేర్పిస్తారని ఆ విధంగానైనా దేశం కోసం, ధర్మం కోసం ఏ విధంగా పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తలు నేర్చుకుంటారని, దీని వల్ల దేశానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించే శిక్షణ తరగతుల్లో పాల్గొనడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో ఈ విధంగానైనా దేశభక్తి పెరిగి కొంతమంది దేశాన్ని నాశనం చేయాలనే ఆలోచనతో ఉన్న వారిని సమాజం నుంచి దూరం పెట్టి,దేశభక్తి ఉన్నవారిని దేశభక్తులుగా మార్చి దేశం కోసం పనిచేసే విధంగా మార్చడానికి వీలు కలుగుతుందని, ఇటువంటి మార్పు తేవడం కోసం కృషి చేస్తున్న మీనాక్షి నటరాజన్ ఇప్పటికైనా కార్యకర్తలు అందరిని శిక్షణ కోసం పంపాలని,వీలైతే మీనాక్షి నటరాజన్ కూడా శిక్ష వర్గ లో పాల్గొని తనతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకులను పాలుపంచుకునే విధంగా పని చేసి వారిలో దేశభక్తి పెంపొందించడానికి పాటుపడాలనిమీనాక్షినటరాజన్కిహితవుపలికారు

# మండలంలో పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట: 20 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని పలువురని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలంలోని ఝల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి తల్లి తొగరు విజయమ్మ, అమీనాబాద్ గ్రామానికి చెందిన కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కర్ధూరి సంపత్ రెడ్డి తల్లి సంవత్సరీకం, తిమ్మారాయినిపహాడ్ గ్రామానికి చెందిన దాసరి బాలజోజి దిన కార్యక్రమానికి హాజరైన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.పుల్లయ్యబొడు గ్రామానికి చెందిన భూక్యా జ్యోతి-వెంకన్న కుమారుడు భూక్యా అనిల్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ఝల్లి గ్రామానికి చెందిన పింగిలి రజినీకార్ రెడ్డి కుమారుడు పింగిలి అశ్వంత్ రెడ్డి గుండె సమస్యతో బాధపడుతూ గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మంద యాకయ్య గౌడ్, సిద్ధన రమేష్, తప్పేట రమేష్, బండి హరీష్, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**-జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్.**



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట : ఏప్రిల్ 20,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కొత్తపేటలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. కొత్తపేట సత్య చంద్ర థియేటర్ వద్ద జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేకును బండారు శ్రీనివాస్ కట్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఇదే వరవడితో రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా ఆయన కృషి చేస్తారని బండారు శ్రీనివాస్ అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేకులు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ

**వర్ధన్నపేట ప్రతినిధి : ఏప్రిల్ 20 ,**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్-వాలి దంపతుల కుమారుడు మునవత్ రాజేష్ నాయక్-రేణుక లవివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు, హమ్యా నాయక్,మండల అధ్యక్షులు,గ్రామపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..



# జేఈఈ మెయిన్స్ లో రాణించిన గిరిజన ఆణిముత్యం.



**గార్ల :ఏప్రిల్ 20** ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 1882 వ ర్యాంకు సాధించి సత్తా చాటిన గిరిజన ఆణిముత్యం మన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామపంచాయతీ సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ కృష్ణ శాంతబాయిల కుమారుడు పాల్ జాషువా ఖమ్మం కృష్ణవేణి కళాశాలలో చదివి ఈ ఘనతను సాధించాడు.అహర్నిశలు కష్టపడి చదివి తల్లితండ్రుల ప్రోత్సాహకాలతో ,ఈ లక్ష్యాన్ని అధిరోహించ గలిగానని, భవిష్యత్తులో ఇదేవిధంగా చదివి సివిల్ సర్వీస్ లలో ఉద్యోగ సాధనే తన లక్ష్యమని పాల్ జాషువా తెలిపారు. తమ కుమారుడు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకును సాధించినందుకు తమకు ఎంతో ఆనందకరంగా ఉన్నదని, తన కుమారుడి వలె ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి స్థాయి కి ఎదగాలని పాల్ జాషువా తల్లిదండ్రులు కృష్ణ, శాంతబాయి ఆనందం వ్యక్తం చేశారు

# ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**-బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న.**

**చెన్నారావుపేట: 20 ఏప్రిల్ :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గ్రామాల్లో వాల్ పోస్టర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని ఖాదర్ పేట, గొల్లపల్లి, గొల్లభామ తండ, సూర్యాపేట తండలో సన్నాహాక సమావేశాన్ని నిర్వహించి, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.గులాబీ జాతరకు భారీగా ప్రజలు తరలి రావాలని, ప్రతి పల్లెలో పార్టీ జెండా ఎగరాలి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రయోజనాల కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు.ఈ నెల 27న ప్రతి గ్రామ గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్, మండల నాయకులు మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, సొసైటీ వైస్ చైర్మన్ మల్లయ్య, మాజీ సర్పంచ్లు విజయరామరాజు, గుగులోతు లాలు నాయక్, మండల నాయకులు నామిడ్ల సురేష్, చింత మహేందర్, శరలు, రెడ్యా నాయక్, వీరన్న, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఈశ్వరరావును పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం పిడిక రాజన్న దొర



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,ఏప్రిల్ 20,** సాలూరు వైసీపీ నాయకులు కొల్లి వెంకట రమణ తనయుడు కొల్లి ఈశ్వరరావుకి ఆరోగ్యం బాగోలేదు అని తెలిసి మాజీ డిప్యూటీ సిఎం రాజన్న దొర ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి పరామర్శ చేశారు. బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టినట్టు తెలుసుకొని అన్నీ విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర తో పాటు పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

## మొక్కులు చెల్లించుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దంపతులు.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: ఏప్రిల్ 20,**
బెజ్జూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజున రంగనాయక స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శివ పార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దంపతులు, సిర్పూర్ మాజీ శాసన సభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మండల కేంద్రంలోని పురాతన ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్లానింగ్ కమిటీ బోర్డు మెంబర్ కోండ్ర మనోహర్ గౌడ్, మాజీ సర్పంచ్లు మోహన్, వసీ ఉల్లఖన్, రాకేష్, మెస్రం రాజారాం, సింగిల్ విండో డైరెక్టర్ తేలే బాపు, సామల తిరుపతి, మాజీ ఉప సర్పంచ్లు సంతోష్, తిరుపతి, మహేష్, బెనికి శ్యామ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో రాణించిన గిరిజన ఆణిముత్యం.

**గార్ల :ఏప్రిల్ 20** ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 1882 వ ర్యాంకు సాధించి సత్తా చాటిన గిరిజన ఆణిముత్యం మన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామపంచాయతీ సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ కృష్ణ శాంతబాయిల కుమారుడు పాల్ జాషువా ఖమ్మం కృష్ణవేణి కళాశాలలో చదివి ఈ ఘనతను సాధించాడు.అహర్నిశలు కష్టపడి చదివి తల్లితండ్రుల ప్రోత్సాహకాలతో, ఈ లక్ష్యాన్ని అధిరోహించ గలిగానని, భవిష్యత్తులో ఇదేవిధంగా చదివి సివిల్ సర్వీస్ లలో ఉద్యోగ సాధనే తన లక్ష్యమని పాల్ జాషువా తెలిపారు. తమ కుమారుడు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకును సాధించినందుకు తమకు ఎంతో ఆనందకరంగా ఉన్నదని, తన కుమారుడి వలె ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలని పాల్ జాషువా తల్లిదండ్రులు కృష్ణ, శాంతబాయి ఆనందం వ్యక్తం చేశారు.



## పెద్ద తుప్పర మల్లన్న కళ్యాణ మహెూత్సవంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

**. రాజేంద్రనగర్ శంషాబాద్ మండలం**
**ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20 :** పెద్ద తుప్పర మల్లన్న కళ్యాణ మహెూత్సవంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివెరిసిందని శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి కళ్యాణ మహెూత్సవంలో మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. తదనంతరం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్ద తుప్పర గ్రామంలో మల్లన్న కళ్యాణ మహెూత్సవ వేడుకలు ఎంత వైభవంగా జరుగుతుంటాయని గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారని వారన్నారు, మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, గ్రామ అధ్యక్షుడు మైల విద్యాచరణ్ , సెగు అశోక్ , బిక్యా నాయక్ , మాజీ-వార్డు సభ్యుడు టి దాసు , ఉపాధ్యక్షుడు జయం రాజు, అంకం రాములు ,అంకం కుమార్ , అంకం రవి , గోవింద్ , అంకం ప్రవీణ్, గ్రామస్థులు నాయకులు తధితరులు పాల్గొన్నారు.

## విరశైవ జంగమ స్మశాన వాటిక స్థలం అన్యాక్రాంతం

**న్యాయం చేయాలంటున్నా విరశైవ జంగమ సంఘమ్**
**జిల్లేడు చౌదర్ గూడ లో వెలుగు చూసిన వైనం**





**షాద్ నగర్ ఏప్రిల్ 20:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదర్ గూడ మండలం తుంపల్లి గ్రామపంచాయతీ శివారులో గల సర్వే నెంబర్ 161 లో 35 గుంటలు సుమారు 200 ఏండ్ల క్రితం నుండి విరశైవ జంగమ సమాధుల కొరకు కేటాయించారు. అట్టి భూమిని జంగమ సంఘమ్ వారు సమాధుల కొరకు వినయోగిం చుకుంటున్నారు. ఈ సందర్భంగా కొన్ని రోజుల క్రితం విరశైవ జంగమ సంఘమ్ కు చెందిన శివపూజ శాంత లింగం, శివాపూజ ప్రభాకర్, మఠం రాజశేఖర్ సదరు భూమిని సర్వే చేయిస్తే అక్కడ 20 గుంటలు భూమి మాత్రమే మిగిలి ఉంది. మిగతా భూమి ఎక్కడ పోయింది అని వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం కు వెళ్లి ఇట్టి భూమి సర్వే నెంబర్ 161 లో ఉండాల్సిన 35 గుంటలు బదులు 20 గుంటలే మిగిలి ఉందని దానిని మళ్ళీ సర్వే చేయించి మా పూర్వికుల నుండి ఉన్న 35 గుంటలు మాకు ఇప్పించి న్యాయం చేయాలనీ దరఖాస్తు పెట్టుకున్నారు. దరఖాస్తు పెట్టి 2 నెలలు కావస్తున్న ఇప్పటివరకు స్థానిక అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని వారు వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ఇట్టి భూమిని టీ పాన్ ప్రకారం సర్వే చేయించి మాకు సత్వరమే న్యాయం చేయాలంటు వారు కోరుతున్నారు.

## బుధుడి డబుల్ సంచారంతో మే నెలలో వీరింట ధనలక్ష్మీ తాండవం

వేద జ్యోతిష్య శాస్త్రంలో బుధ గ్రహానికి ఉండే ప్రత్యేకత అంతా ఇంతా కాదు. తెలివితేటలకు, వ్యాపారాలకు, తర్కానికి సూచికగా బుధుడిని భావిస్తారు. అటువంటి బుధుడు జాతకంలో శుభ స్థానంలో ఉంటే ఆ రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. ఒక రాశి నుంచి మరొక రాశికి కాలానుగుణంగా నిర్దిష్ట సమయంలో సంచారం చేసే బుధుడు అన్ని రాశుల వారి పైన శుభ మరియు అశుభ ప్రభావాలను ఏర్పరుస్తాడు.మేష, వృషభ రాశులలో బుధ సంచారంజ్ఞాన గ్రహమైన బుధుడు మే 7వ తేదీన మేషరాశిలో సంచారం మొదలు పెడతాడు. ఆపై మే 23వ తేదీన బుధుడు వృషభ రాశిలో సంచారం చేస్తాడు. మేష మరియు వృషభ రాశిలో బుధుడు డబల్ సంచారం కారణంగా కొన్ని రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. మరి ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం.మేషరాశి జాతకులకు బుధ సంచారం చాలా శుభప్రదంగా




ఉంటుంది. మేషరాశిలో బుధుడు సంపద గృహంలో సంచరిస్తాడు మేషరాశి జాతకులు ఈ సమయంలో ఉన్నతాధికారుల మద్దతు పొందుతారు. వర్తక వ్యాపారాలు చేసేవారికి లాభాలు వస్తాయి. ఈ సమయంలో ఏ పని చేసినా మేషరాశి జాత కులకు కలిసొస్తుంది. విద్యా ర్థులకు ఇది అనుకూలమైన సమయం. ఉద్యోగులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు వచ్చే అవకాశం ఉంది. ఊహించని ప్రయోజనాలు కలుగుతాయి. మేషరాశి జాతకులు ఆర్థికంగాను బలోపేతం అవుతారు.కర్కాటక రాశికర్కాటక రాశి జాతకులకు బుధ సంచారం ప్రయోజనాలను తీసుకువస్తుంది. కర్కాటక రాశిలో బుధ సంచారం పదవ ఇంట్లో జరుగుతుండడంతో, ఇది కర్కాటక రాశి వారికి అనుకూలమైన ఫలితాలను ఇస్తుంది. వర్తక వ్యాపారాలు చేసేవారు ఈ సమయంలో విజయాలను పొందుతారు. కర్కాటక రాశి వారి ఆదాయ స్థాయిలు పెరుగుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. వ్యాపారాలలో నూతన ఒప్పందాల నుండి డబ్బు సంపాదించవచ్చు. ఉద్యోగులు తమ ఉద్యోగాలను మార్చుకోవచ్చు.సింహ రాశి జాతకులకు బుధ సంచారం వారి వ్యాపార గృహంలో జరుగుతుండడం వల్ల జీవితంలో మీరు గొప్ప ఫలితాలను పొందుతారు. సింహ రాశి వారి అదృష్టం ఈ సమయంలో ప్రకాశిస్తుంది.సింహరాశి జాతకుల ప్రేమ జీవితంలో వచ్చే సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి. ఉద్యోగ పరంగాను సింహరాశి జాతకులు విశేషమైన ప్రయోజనాలను పొందుతారు.

# మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలి

**ఆశ్రమ పాఠశాలలో పోలీసు కానిస్టేబుల్ ల ఇస్తారాజ్యాన్ని అరికట్టాలి**
**లేనియెడల జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం**
**బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు**
**మహబూబాబాద్ తేజావత్ వాసు నాయక్**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో మహబూబాబాద్ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని మహబూబాబాద్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గతంలో కూడా గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం మరియు పిఓ భద్రాచలం గారి దృష్టికి తీసుకువెళ్లిన కూడా హాస్టల్ వార్డెన్ అనిత పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చర్యలు తీసుకోకపోగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ అనితను రక్షించడానికి ప్రయత్నం చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా జిల్లా అధికారులు కళ్ళు తెరిచి, లంచాల మాయలో పడకుండా సదరు వార్డెన్ అనిత పై చర్యలు తీసుకొని 24 గంటల లోపల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో పోలీసు కానిస్టేబుల్ ల అరాచకాలను అరికట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, సిరోలు మండల అధ్యక్షులు జైల్ సింగ్ నాయక్, మరిపెడ మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ధరావత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కుట్రలను ప్రజలు తిప్పి కొట్టెరోజు వచ్చింది

**నమస్తే భారత్ ప్రతినిధి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం**

**రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లుతుంది**
**కుబేరుల కొమ్ముకాసేందుకే రాజ్యాంగ సవరణ నాటకం**
**రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్ పల్లి నరేందర్**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20:** కేంద్రం కుట్రలను ప్రజలు తిప్పుకొట్టే రోజు వచ్చిందని రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు వాటిలో ప్రమాదం ఉందని రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని ఆదివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ తో కలసిశంషాబాద్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలోశంషాబాద్ మండలంలో కాచారం గ్రామం నుండి రాయనగూడ, ననాజీపూర్ గ్రామం వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకోర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల కాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందని వీటిని తిప్పి



కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చిన బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, నిరటి రాజు ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు దర్గా సత్తయ్య, మైలరం బిక్షపతి, జగన్నాథం ఇస్తరి, సింహ రెడ్డి, నానాజీపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామస్వామి, సుకుమార్ గారు, సుధాకర్ యాదవ్ , సులోచన , మండల్ ఉపాధ్యక్షులు బంగారం కుమార్, సలీం, బాబన్న, గణేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు నందు, రాజు గౌడ్ జంగన్న ఉపసర్పంచ్ నర్సింహా, కాంగ్రెస్ నాయకులు పాండు, జగదీష్, యాదవ్, వినోద్, చింటూ, శివ, అభిషేక్, పృధ్వి, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, నాయకులు మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాల వర్షం అన్నదాతకు తీరని నష్టం

**-నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల డిమాండ్**
**-తలకొండపల్లి,వెల్జాల్, జూలపల్లి, అంతారం, బదనాపూర్,చంద్రదన,రాంపూర్ గ్రామాలలో తీవ్ర నష్టం**

**ఎప్రిల్ 20. తలకొండపల్లి :** తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గాలి వాన బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు.భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు - మామిడి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని లక్షలాది రూపాయల నష్టం, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని చెల్లించాలని విజ్ఞప్తి.అకాల వర్షాలతో తీవ్ర నష్టం - ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు....భారీ వర్షాల ప్రభావంతో నష్టపోయిన రైతులు- మామిడి, వరి ధాన్యం, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని లక్షలాది రూపాయల నష్టం, ప్రభుత్వం స్పందించి పరిహారాన్ని కల్పించాలని విజ్ఞప్తి.అకాల వర్షాలతో రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 50,000/- రూపాయలు ఖర్చుపెట్టి ఆవుల కోసం షెడ్డు వేసిన బొడ్డుపల్లి రవి అనే రైతు ఆవుల షెడ్డు గాలివాన బీభత్సానికి పూర్తిగా కూలిపోవడం జరిగింది. ఆ సమయంలో ఆవుల షెడ్డు కింద ఆవు దూడ ఉండడం ఆవు దూడ పై ఒక్కసారిగా ఆవుల షెడ్ ఆవు దూడపై పడడంతో తీవ్ర గాయాలతో ఆ ఆవుధుడను



రైతు బయటకు తీశాడు.గాలి వాన బీభత్సానికి కరెంట్ స్తంభాలు భారీ వృక్షాలు నీలమట్టమయ్యాయి. మరో రైతు 4 ఎకరాల మామిడి తోట మామిడి కాయలు కోసే సమయానికి గాలివాన బీభత్సానికి బొడ్డుపల్లి శ్రీను రైతు యొక్క మామిడి తోట గాలివాన బీభత్సానికి మామిడికాయలు నేల జారడం జరిగింది.గడ్డం వెంకటయ్య రైతు యొక్క ఆవుల షెడ్డు గాలివాన రావడంతో కూలిపోవడం జరిగింది.వివిధ గ్రామాలలో అధికంగా రైతులు నష్టపోయారు.మామిడి, ధాన్యం,మొక్కజొన్న, పంటలు పూర్తిగా దెబ్బతిని, లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది.అకాల వర్షాలకు నష్టపోయిన రైతన్నలు: గాలి వాన బీభత్సం వల్ల మామిడి పండ్లు నేలరాలి పోయాయని రైతులు



వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. వడగండ్ల వాన,ఈదురు గాలులకు మామిడి,మొక్కజొన్న, వరి పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# డయాబెటిస్ పేషెంట్స్ వేసవిలో ఈ పండ్లు తింటే మంచిది

డయాబెటిస్ పేషెంట్లు మన సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్నారు. అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి కారణంగా చాలామంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇక డయాబెటిస్ బారిన పడినవారు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే మరిన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.డయాబెటిస్ బాధితులకు ఈ పండ్లతో మేలు

డయాబెటిస్ పేషంట్స్ పండ్లు తినడం మంచిదే కానీ అన్ని రకాల పండ్లను తినకూడదు. ఒకవేళ పండ్లను తిన్నా కూడా పరిమిత మోతాదులోనే తినాలి. ఇక వేసవి కాలంలో కొన్ని రకాల పండ్లు తినడం డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుంది. మరి ఆ పండ్లు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం.

డయాబెటిస్ పేషంట్స్ జామపండు ఎక్కువగా తినడం మంచిది. జామ పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు దీనిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. జామ పండు రక్తంలోని చక్కెరను నియంత్రించి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది.

పుచ్చకాయజివేసవి కాలంలో మన శరీరం డీహైడ్రేట్ అవుతుంది. శరీరంలో నీటి శాతాన్ని పెంచుకోవడం కోసం పుచ్చకాయ మంచి ఆహారంగా చెప్పవచ్చు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో పాటు పోషకాలు ఎక్కువగా ఉంటాయి. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అయినా



పుచ్చకాయను పరిమిత మోతాదులోనే డయాబెటిస్ పేషెంట్స్ తినాలి.యాపిల్ పండుయాపిల్ పండులో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మనకు ఎక్కువ ఆకలి కాకుండా నిరోధిస్తుంది. చక్కెర శోషణ ను తగ్గిస్తుంది. మన ఇన్సులిన్ ఆక్టివిటీ ని మెరుగుపరుస్తుంది. కనుక యాపిల్ పండును ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. ఇది మనకు ఎంతో మేలు చేస్తుంది.బొప్పాయి పండులో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గొప్ప గుణాలు ఉన్నాయి. బొప్పాయి పండులో కూడా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల, ఇది మన ఆకలిని నియంత్రి బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి బొప్పాయి డయాబెటిస్ ను కంట్రోల్లో ఉంచుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india  News9India_  news9telugudaily

# వేలాదిగా రజతోత్సవ సభకు తరులుదాం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపాల్**



**మద్దూరు, (ఏప్రిల్ 20) :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఈనెల 27న నిర్వహించబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మద్దూరు మండలం నుండి వేలాదిగా తరలి వెళ్దామని మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మద్దూరు మండల కేంద్రంలోని షా గార్డెన్ లో గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లి రాములు, బాలచందర్, మహేందర్, ఎం నరసింహ, నారాయణ, విట్టల్ అనంతరెడ్డి, బాల్ రెడ్డి, సురేష్ రావ్, భాస్కర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**/మద్దూరు, (ఏప్రిల్ 20) :**కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 2011 -2012 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 14 ఏళ్ల తర్వాత మళ్ళీ తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు . తాము చదివిన పాఠశాల, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తమ మిత్రుడు రామక్రిష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబుది చెరగని ముద్ర సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్




**నారాయణపేట్ జిల్లా :**తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబుది చెరగని ముద్ర అని సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరని, దూర దృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారని,అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు అని మహేశ్?గౌడ్?తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో 1995,1999, 2014 2024 ఇలా సంవత్సరాలు గడిచి పోతుండొచ్చు కానీ ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనకు తాను మార్చుకుంటారని తెలిపారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టి చేసిన రాజకీయ పాలన దురంధురుడని మహేశ్‌గౌడ్ కొనియాడారు. చంద్రబాబు గురించి ఇక్కడి ప్రజలే కాదు, ఆయన చేసిన అభివృద్ధే పరోక్షంగా చెబుతుందని అన్నారు. చం( దబబు హయాంలో హైటెక్?సిటీ ఏర్పాటుతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మౌళిక వసతుల కల్పన, అంతర్జాతీయ కంపెనీలను తెలంగాణకు రప్పించి యువతకు ఉపాధిని కల్పించారని మహేశ్ గౌడ్ అన్నారు. తెలుగు వారి ప్రతిష్టను ప్రపంచంలో ఎన్ టిఆర్ నిలబెడితే..చంద్రబాబు దానిని శక్తివంతంగా కొత్తకొత్త ఆలోచనలతో నిలబెడుతున్నారన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఆయన వందేళ్లు ఆయురారోగ్యాలతో బ్రతికి ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నట్లు మహేశ్ గౌడ్ తెలిపారు.

# భక్తి శ్రద్ధాలతో వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్టపణ



**ఉట్కూర్ మండలం :**ఉట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామం లో వాల్మీకి మహర్షి దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చాలా ఘనంగా భక్తి శ్రద్ధాలతో విగ్రహ ప్రతిష్టపన జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాలనుంచి వాల్మీకి బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అర్చకుల మంత్రోచరణాల భక్తి పర్వశాల మధ్య వాల్మీకి మహర్షి విగ్రహాని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమం వివిధ పార్టీల నాయకులు,వాల్మీకి పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్ బీజేపీ పార్టీ నాయకులు

**రాజకీయ లబ్ధికోసం కావాలనే సీతక్క ని టార్గెట్ చేస్తు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు**
**పసిపాప చనిపోతే వాళ్ళ తల్లితండ్రులను ఓదార్చాల్సిందిపోయి రాజకీయం చేయడం దారుణం**
**ములుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసార్ ఖాన్**



**ములుగు బ్యూరో :**భూ భారతి కార్యక్రమానికి వచ్చిన మంత్రుల పర్యటనను భంగం కలిగించాలని బీజేపీ, బి.ఆర్.ఎస్ నాయకుల భూములు ఎక్కడ పోతాయానో భయంతో పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నారని ములుగు యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు ఇసార్ ఖాన్ అన్నారు. నిజానిజాలు తెలియకుండా వారి రాజకీయ లబ్ధి కోసం చిన్నారు కుటుంబాన్ని రెచ్చగొట్టి కావాలని రోడ్డు మీద ధర్నాకు దింపడం సిగ్గుచేటు అన్నారు.- చిన్నారి తండ్రి జరిగిన విషయం మంత్రి సీతక్కకి తెలియజేయగా. సీతక్క జరిగిన సంఘటన గురించి తెలుసుకొని దానికి కారణమైన వారి మీద కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటి వేసి చిన్నారి మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .- సీతక్క గారు చిన్నారి కుటుంబానికి అండగా ఉంటారు- ఇప్పటికే సీతక్క కుమారుడు సూర్య కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారి కుటుంబాన్ని పరామర్శించారు. మరణించిన చిన్నారి కుటుంబానికి అం డగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. చిన్నపాప మీద చేస్తున్న చిల్లర రాజకీయాలు మా నుకుంటే మంచిదన్నారు. ఇప్పటికైనా ఈలాంటి నీచ రాజకీయాలు చేయటం మనుకుంటే మ ంచిదని అన్నారు ఉల్లేరావు శ్రావణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఎఎస్ఐ అంజీలయ్య



**నారాయణపేట్ జిల్లా :**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎఎస్ ఐ అంజీలయ్య ఆధ్వర్యంలో అదివారం సాయంత్రం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 04 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఎఎస్ ఐ ఆంజిలయ్య మాట్లాడుతూ. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని,
మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరు గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మార్గంలో నడవాలి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నాయక్

**శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవలు బంజారా బోగ్ బండారా కార్యక్రమాంలో**
**పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్**



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. మాంసం,మందును వదిలి సేవాలాల్ బాటలోనే నడవాలని సూచించారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని బంజార నేతలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు సేవలాల్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. సమాజ ఐక్యమత్యాన్ని చాటుదాం-అభివృద్ధికై పాటుపడుదాం. సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నవ సమ సమాజాన్ని సాపిద్దాం -సేవా అభివృద్ధికై పాటుపడుదాం ఎమ్మెల్యే అన్నారు. సమాజ ధర్మ పరిరక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ కృషిని ఆదర్శగా తీసుకుందాం. సేవాలాల్ చూపించిన బాటలో ప్రయాణిద్దాం- బంజారా సంస్కృతి సాంప్రదాయాలని,
భాషను కాపాడుకుందాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలకై. సేవాఅంకితభావంతో-సేవా చేద్దాం. మన తండాల హక్కుల పరిరక్షణకై - మనమే కథానాయకులు అవుతాం. తండా పంచాయతీ ఎన్నికల్లో తండాలని ఏకిగ్రీయం చేసుకుందాం- అభివృద్ధికి పాటుపడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్యను పరామర్శించిన నేతలు



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టు జిన్నా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగ ఆయనను అబ్బాయి పాలెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, శనివారం పరామర్శించారు. లచ్చయ్య ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామపంచాయతీ సిబ్బంది అల్వాల యాదగిరి, జినక వెంకన్న, గ్రామస్తులు జినక ఉపేందర్, జినక ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు

# వృత్తి విద్యలతో ఉపాధి అవకాశాలు

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వై నాయక్



**తొర్రూరు :**నేటి పరిస్థితులకు అనుగుణంగా యువతకు ఉపయోగపడే వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవాలని, వాటితో ఉపాధి అవకాశాలు పొందవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవై నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల శివారు వెలికట్ట గ్రామ పరిధిలోని పాలకేంద్రం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శారద ఐటిఐ కళాశాలలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ జాటోత్ శారద రమేష్ తో కలిసి కేవై నాయక్ మాట్లాడారు. ఐటీఐ చదివిన వారికి దశ మారడంతోపాటు నూతన కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశా లు మెరుగు కానున్నాయన్నారు. ఉపాధి లక్ష్యంగా తీర్చిదిద్దిన నూతన కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. సాంప్రదాయ కోర్సులు స్థానంలో వృత్తి విద్య కోర్సులు చదివితే ఎవరి కాళ్లపై వారు నిలబడే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం వృత్తివిద్య కోర్సులకు ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ఐటిఐలో కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ జాటోతు శారద రమేష్ మాట్లాడుతూ. ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థ)లో చేరితే తక్కువ సమయంలో ఉపాధి పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యన్నారు. పాలిటెక్నిక్, వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చినా ఐటీఐకి ఏ మాత్రం డిమాండ్ తగ్గలేదన్నారు. గత దశాబ్దం కాలంగా ఐటీఐలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఐటీఐ పూర్తయిన తర్వాత నేరుగా పా లిటెక్నిక్ డిప్లమో రెండో సంవత్సరంలో చేరే అవకాశం కూడా ఉందన్నారు. ఐటీఐ పాసైతే వివిధ సంస్థల్లో, పరిశ్రమ ల్లో ఉద్యోగాలు పొందే వీలుంది. ఈ కారణంగా ఐటీఐ చదివేందుకు యువత ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బాబు,మాజీ జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ టికు నాయక్, నాయకులు దామోదర్ రెడ్డి, స్థానికులు రామచంద్రనాయక్, హపావత్ సురేష్, జాటోత్ రాజారాం, తుకారం, హేమా నాయక్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లు, కళాశాల మేనేజ్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**
**యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20:** వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని నవయుగ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్‌లో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన ఋషి కాలనీ, శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించగా, విద్యార్థులు, విద్యార్థినులతో పాటు హోమ్ మేకర్స్ కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. శిక్షణలో బేసిక్ కంప్యూటర్ కోర్సు, టైపింగ్ రైటింగ్, సి లాంగ్వేజ్ లాంటి అంశాలు బోధించనున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, యువతకు ఉపయోగపడే ప్రాజెక్టులపై తమ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే, క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సాంకేతిక విజ్ఞానం ఈ రోజుల్లో ఎంతో అవసరం కావడంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సామల యాదయ్య, కొంకటి ఆంజనేయులు, చిరంజీవి , ఇప్ప రమేష్, విద్యార్థులు, హోమ్ మేకర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్





**నిర్మల్ :** జిల్లావ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9 వ తరగతుల్లో ఏర్పడిన విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకై ఆదివారం జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్షను ఏర్పాటు చేశారు. నిర్మల్ లోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో గల వసతులను ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో సరైన లైటింగ్, మరుగ ుదొడ్లు, త్రాగునీరు, తదితర వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుకాగా ఈ పరీక్షకు సంబంధించి మొత్తం 808 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 721 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్ష కేంద్ర తనిఖీలో డిఈఓ పి. రామారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డిసిఓ గీత, పర్యవేక్షకులు రమణారెడ్డి, సిఎస్ దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన బైకిస్ట్..

**స్పాట్ లో అమ్మాయి, ఆసుపత్రికి తరలిస్తుండగా అబ్బాయి మృతి.**





**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయరహదారి కడప సరిహద్దు సమీపంలో కదిరినాయుడు పల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఝాన్సీ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.. నరసింహులు అనే వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కడప జిల్లా అట్లూరు మండలం ముత్తుకూరుకు చెందిన మళ్లీ నరసింహులు బద్వేల్ మున్సిపాలిటీలోని గోపవరం పేటకు చెందిన ఝాన్సీ నెల్లూరు జిల్లాలోని దైవ క్షేత్రమైన పెంచలకోన వెళ్లి తిరిగి వారి స్వగ్రామాలకు వెళుతుండగా వారరు ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడం జరిగి మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కాసుల శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగించారు.

# లోతేరు సిఆర్ఎం చర్చ్ లో ఈస్టర్ పండుగ వేడుకలు



**అరకులోయ:** లోతేరు సిఆర్ఎం చర్చ్ నందు ఈస్టర్ పండగ వేడుకలు ఘనంగా జరిగింది ఈ సందర్భంగా సంఘ సేవకులు జాన్ ,మోసే , వాక్య ఉప దేశాలను ఈస్టర్ పండగ ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేశారు. ఈస్టర్ పండగ ఏసుక్రీస్తు పునర్ స్థానాన్ని గుర్తుచేసుకునే పండగ. ఇది క్రైస్తవుల ఆశ మరియు కొత్త జీవితం ఈ యొక్క సందేశం. ఈస్టర్ పండగ మరణం మరియు పాపానికి వ్యతిరేకంగా ఏసుక్రీస్తు యొక్క గెలుపుకు సూచిస్తుంది. ఈ పండగ క్రైస్తవులకు విశ్వాసము ఆశా మరియు ప్రేమ యొక్క గుర్తు పండగ ఏసుక్రీస్తు మనకోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ మనం ఆయన ద్వారా మోక్షం పొందగలమని మరియు కొత్త జీవితం పొందగలమని సూచిస్తుంది. ఈ పండగ యొక్క మూలం పూర్వకుల పాత మతాలలో వసంతకాలపు పండుగలు మరియు సంతనోత్పత్తి పండగ అని చెబుతారు. అయితే ఈస్టర్ పండగ పున్నార స్థానములో క్రైస్తవ మతానికి ఒక ప్రత్యేకమైన పండగ అని సేవకులైన జాన్, మోషే, తమ వాక్యపదేశములతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎం చర్చ్ సేవకులు అప్పలస్వామి, దీప్తి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా కిత్తలంగి అంగన్ వాడీ భవనం...

**గోడ కట్టారు కానీ...ప్లాస్టింగ్,తలుపులు,కిటికి వేయాడం మరిచారు..= కామ్రేడ్ కాసులమ్మ స్వాభి**



**అనంతగిరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలానికి చెందిన కోనాపురం గ్రామ పంచాయితీ కిత్తలంగి గ్రామం ఇక్కడ నివసిస్తున్న గ్రామ నివాసులంతా ఆదిమ జాతి గిరిజన తెగ పరేంగిపోర (పివీట జీ)లుగా పుట్టడం తప్పు.తక్కువ జాతి కులస్తులు అందుకేనేమో భవనం అసంపూర్తిగా మిగిలింది. ఈ గ్రామమే కాదు ఈ పంచాయతీ లో మరొక గ్రామం బోందుగుడ కూడా ఇదే దుస్థితి.కిత్తలంగి గ్రామ ఆవరణలోనీ పాఠశాల ఆవరణలో చేపట్టిన అంగన్ వాడీ భవనం నిర్మాణం చేపట్టి పదకొండేలు అయినా పూర్తి కాకుండా అసంపూ ర్తిగా ఉంది.గతంలో ఇదే తెదేపా ప్రభుత్వ హయాంలో పంచాయితీ రాజ్ శాఖలో 11 లక్షలతో దీనిని మంజూరు చేశారు.భవన నిర్మాణం 2014 వ సంవత్సరంలో ముచ్చటగా మూడు నెలలు పనులు చురుగ్గా జరిగాయి.తర్వాత నత్తనడక నడిచింది.దీని గురించి ఎన్నో మార్లు జిల్లా కలెక్టర్ కు,సబ్ కలెక్టర్ కు,ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులకు వినతులు ఇచ్చి అలిసి ఎదురు చూపులు చూసిన కళ్ళు మసక బారిపోయాయి.ఇప్పటికైనా పై అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోని పూర్తి చేయాలనీ సిపిఎం అనంతగిరి మండల నాయకు రాలు కాసులమ్మ స్వాభి డిమాండ్ చేశారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం

**- దూబచర్లలయన్స్ క్లబ్ మరియు పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో**



**గోపాలపురం:** విజయవాడ హెల్ప్ హాస్పటల్ వారి సహకారంతో, శ్రీ సంఘమిత్ర విద్యాలయం, దూబచర్ల వద్ద ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించబడింది. క్యాంపు ఆర్గనైజర్ అంబటి శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, హెల్ప్ హాస్పిటల్ గుండె నిపుణులు డాక్టర్ కిరణ్ మరియు పిఆర్ఓ సతీష్ బృందం సుమారు 120 మందికి గుండె పరీక్షలు నిర్వహించారు.డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ, అదనపు పరీక్షల కోసం 15 మందిని విజయవాడలోని హెల్ప్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఆయాసం, గుండె దడ, గుండె నొప్పి, గుండె బరువుగా ఉండటం, తల తిరగడం, ఎడమ చేయి లాగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే గుండె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు, పార్డ్ ఇండియా అధ్యక్షులు మహమ్మద్ ఇలియా షరీఫ్, తాతిన సత్యనారాయణ, కూచిపూడి ఉదయభాస్కరరావు, మైనం వెంకటేశ్వరరావు (సింహ), యోగ మిత్ర రాజారావు, కూరపాటి నాగరాజు, బొందల శ్రీనివాసరావు, చీమకుర్తి కృష్ణ ప్రసాద్, నెక్కంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**దేవరపల్లి:** నవ్యాంధ్ర నిర్మాత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు దేవరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దేవరపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్, ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గన్ని మని హరికృష్ణ, కె. భీమరాజు, కొండపల్లి దొరయ్య, పెనుమత్స సుబ్బరాజు. యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరు రామారావు, కాకర్ల సుజన దేవి, మెంటేమి అమరావతి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. మండలంలో పలు గ్రామాల్లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ వేడుకల్లో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

**,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు శుభ సందర్భంగా మర్రిపాడు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నాయుడు,పుట్టం శ్రీనివాసులు రెడ్డి, యరమళ్ళ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొలిత మండల కేంద్రంలో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి బస్టాండ్ సెంటర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అందరూ ఐక్యమత్యంగా కలిసి నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్స్ పంపిణీ చేసి ముఖ్యమంత్రి పై తమకున్న అభిమానాన్ని చాటి చూపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రూపు రేఖలను మార్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు యొక్క కఠోరమైన శ్రమ ఎనలేనిదని.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన యొక్క పనితీరు భేష్ అని.. నవ్యాంధ్ర రాజధానిని అన్ని విధాల సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీసే రాష్ట్రంగా రూపుదిద్దేందుకు అనునిత్యం శ్రమిస్తున్నారని వారు అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, చిన్నారెడ్డి, ఎలగాల వెంకటేశ్వర్లు, మల్లు స్వాతి రెడ్డి, కోనంకి శ్రీనివాసులు నాయుడు, మందాది శ్రీరాములు, మధుసుదన్ రెడ్డి, కర్రావుల శ్రీనివాసులు, రాటకొండ వెంకటేశ్వర్లు, గంగినేని శ్రీనివాసులు, మాడుపూరు చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం

**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ మరియు గ్రామస్తుల సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున వార్షికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమనీ, విద్యార్థుల్లో ఉండే అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఇవి దోహదం చేస్తాయననీ,ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలోని అన్ని పాఠశాలల లోని ఒకటి నుంచి ఐదో తరగతి చదివే విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.మర్రిపాడు మండల పరిషత్ అధ్యక్షులు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు



మాట్లాడుతూ మంచి పాఠశాలల ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమనీ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం జరిగిన విద్యార్థుల ప్రతిభా పాటవాల ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య,



ఇర్లపాడు సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సుబ్బరాయుడు,ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పి.ఎస్.బీ శ్రీనివాస్,చిన్నపిల్లల వైద్యురాలు అమర జ్యోతి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,ఎంఆర్డీ రాజేంద్ర కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు కటారి సుధాకర్, మౌనిక, రమేష్ బాబు,మరియమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఆదర్శ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**మైలవరం ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, కొండపల్లి,చరిత్రలో అందరికీ గుర్తుండిపోయే భవిష్యత్తు తరాల కు ఆదర్శ రాజ నీతిజ్ఞుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.తమ అభిమాన నాయకుడు జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ హాస్పటల్లో



రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నంలో పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వయంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జంపాల మాట్లాడుతూ..అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రతి కార్యకర్తగా ఆయన ఆదర్శంగా తీసుకొని పార్టీ విధేయులుగా పనిచేయాలని సూచించారు. ఇలాంటి నాయకుడు దొరకటం రాష్ట్ర ప్రజల అదృష్టమని,ఆయన సారథంలో పనిచేయటం ప్రతి కార్యకర్త గర్వంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపాలిటీ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్లు ధరణికోట విజయలక్ష్మి, గోపాలరావు, మైలా సైదులు, కొత్తపల్లి ప్రకాష్, హైదర్,దాసు, దిలిప్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతం .. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి....

**భీమవరం :** శాంతిభద్రతలు క్షీణించిపోయిన రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ చంద్రబాబు విజన్ నిరంతరం పనిలో చూపే ఉత్సాహం



అద్భుతమని అన్నారు. ఏపీఐఐసి చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు (చినబాబు) మాట్లాడుతూ భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమని, వజ్రోత్సవ జన్మదిన శుభ సమయాన ఆయనకు సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# పేదలు ఆర్థికంగా ఎదగాలన్నదే చంద్రబాబు సంకల్పం....

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి....**

**భీమవరం :** పేదలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో చంద్రబాబు పని చేస్తున్నారని, అన్న క్యాంటీన్ల ద్వారా పేదవారికి రూ 5 లకే భోజనం అందిస్తున్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి



అన్నారు. భీమవరం పాత బస్టాండ్ వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు అధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించి 1000 మందికి భోజనం అందించారు.వారు మాట్లాడుతూ సుదీర్ఘ పరిపాలన అనుభవం తో రాష్ట్ర దిశా దశను మార్చే సమర్థత కలిగిన నాయకులు చంద్రబాబు అని, భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు నిరంతరం తపించే చంద్రబాబుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు.. సంతోషాలు అందించాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో రాష్ట్ర అభివృద్ధి...కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ....

**భీమవరం:** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలను భీమవరం నియోజవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన చంద్రబాబు పుట్టినరోజు వేడుకలో కేక్ కటింగ్ అనంతరం కేంద్ర మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ 1980 సంవత్సరంలో సినిమా టోపీగ్రఫీ మంత్రిగా చంద్రబాబు సమర్థవంత నాయకునిగా సుదీర్ఘకాల ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆయన ప్రత్యేక విజన్ తో పనిలో చూపే ఉత్సాహం అద్భుతమన్నారు.పీఏసీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ రోజుకి 18 గంటలు పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకుల సమన్వయంతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాజధాని నిర్మాణానికి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు రోడ్లు నధుల అనుసంధానానికి విశేషకృషి చేస్తున్నారన్నారు.ఏపీఐఐసీ చైర్మన్ పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పి4 కార్యక్రమం ద్వారా పేదలను ధనికులుగా మార్చే సువర్ణ అవకాశాన్ని కల్పిం చా రనితెలిపారు.పశ్చిమగోదావరి ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్ర బాబు మన రాష్ట్రంలో జన్మించడం రాష్ట్రంతో పాటు దేశానికి వరమని కూటమి నాయకులు ఐక్యమత్యంతో పనిచేస్తూ చంద్ర బాబు లక్ష్యాలను సాధిద్దామని తెలిపారు.అనంతరం టిడిపి యువ నాయకుడు గొలగాని రమేష్ ఆధ్వర్యంలో బదిరుల పాఠశాలలోని చెవిటి మూగ విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి తినుబండా రాలను పంపిణీ చేశారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి కృష్ణ బలిజ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తుల ఆధ్వర్యంలో పళ్ళు పాలు రొట్టెల పంపిణీ చేశారు. భీమవరం పట్టణం గునుపూడి 17వ వార్డులో బ్రాహ్మణ సాధికార సమితి పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ చెరకుపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ జెండా స్థూపాన్ని ఆవిష్కరించి పేదలకు వస్త్ర దానం చేశారు. భీమవరం పట్టణం ఏఎస్ఎన్ రాజు ట్రస్ట్ సౌజన్యంతో టిడిపి నాయకులు రక్తదానం చేశారు. భీమవరం పట్టణం పాత బస్టాండ్ దగ్గర అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ నిర్వహించారు.ఈకార్యక్రమాలలో ప.గో జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతేన రామరాజు ప్రధాన కార్యదర్శి జుత్తుగ శ్రీనివాస్ టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే




పార్థసారథి టిడిపి అంగన్వాడీ డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు కార్యదర్శి గూడూరి సుబ్బారావు టిడిపి నాయకులు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ నాగిడి తాతాజీ మెంటే గోపి ఎద్దు ఏసుపాదం గంట త్రిమూర్తులు చెరకుపల్లి సంతోష్ కుమార్ గోలగాని రమేష్ కొండ్రు శ్రీనివాస్ మద్దుల రాము కోళ్ల నాగబాబు మాదాసు కనకదుర్గ ఎండి షబీనా సయ్యద్ నసీమా బేగం గంధం రాధా సునీత నేదునూరి గంగాధర్ తిలక్ కోరిపల్లి శ్రీనివాసరావు చోడిశెట్టి నారాయణస్వామి వజ్జిపర్తి గురుమూర్తి డివి ఎస్ఎన్ రాజు దొంగ వెంకటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాజ్ తో పెళ్ళికి రెడీ అవుతున్న సమంత

**తిరుమల, శ్రీకాళహస్తిలో ప్రత్యేక పూజలు..**



కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు.సమంత నిర్మాతగా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ త్రిలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మించిన చిత్రం శుభం. ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది. దీనితో సమంత కూడా ప్రచార కార్యక్రమాలకు రెడీ అవుతున్నారు. సమంత పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో ప్రస్తుతం వార్తలు ఎక్కువవుతున్నాయి. నాగ చైతన్యతో విడిపోయాక సమంత సింగిల్ గా ఉంటున్నారు. అయితే కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు గురించి పరిచయం అవసరం లేదు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. ఈ వెబ్ సిరీస్ తో సమంతకి పాన్ ఇండియా గుర్తింపు దక్కింది. అదే విధంగా హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. మొదటి మంచి ఫ్రెండ్స్ గా ఉన్న సమంత, రాజ్ కొంతకాలం క్రితం ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు వీళ్ళిద్దరూ పెళ్ళికి రెడీ అవుతున్నట్లు బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రూమర్స్ కి బలం చేకూరుస్తూ సమంత, రాజ్ శనివారం రోజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సమంత, రాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలుస్తోంది. అదే విధంగా శ్రీకాళహస్తికి వెళ్లి అక్కడ కూడా ప్రత్యేక పూజలు చేశారట. ఇదంతా తమ పెళ్లి కోసమే అని ప్రచారం జరుగుతోంది. మేలో సమంత, రాజ్ నిడిమోరు పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సమంత కానీ, రాజ్ కానీ తమ రిలేషన్ ని అఫీషియల్ గా ప్రకటించలేదు. సమంత, రాజ్ తిరుమలని సందర్శించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమంత.. నాగ చైతన్యతో విడిపోయాక చాలా సమస్యలు ఎదుర్కొంది. మయోసైటిస్ కారణంగా చాలా రోజులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంది. మరోవైపు నాగ చైతన్యతో విడిపోవడంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎదుర్కొంది. ఇప్పుడు సమంత వస్తున్నాయి.

## తల్లి కాబోతున్న కీర్తి సురేశ్..పెళ్లైన నాలుగు నెలలకే గుడ్ న్యూస్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల కాలంలో ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు.అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు కీర్తి సురేశ్. తెలుగు, తమిళ భాషల్లో టాప్ హీరోల సరసన నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నారామె. ముఖ్యంగా 'మహానటి' సినిమాతో కీర్తి సురేశ్ క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ సినిమాలో కీర్తి సురేశ్ నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు దక్కాయి.కీర్తి సురేశ్ ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించగలదనే గుర్తింపు దక్కించుకున్నారు.ఇటీవల కాలంలో కీర్తి సురేశ్‌కు పెద్దగా హిట్లు లేకపోయినప్పటికీ బాగానే కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నారు. గతంలో కీర్తి సురేశ్ ఎలాంటి ఎక్స్‌పోజింగ్ , రొమాంటిక్ సీన్స్ చేయలేదు. స్టార్ హీరోయిన్‌గా మెలగాలంటే దానికి టాలెంట్, అదృష్టం కలిసి ఉంటే చాలని చెప్పిన కీర్తి సురేశ్ తనకంటూ ఒక మంచి స్థానాన్ని క్రియేట్ చేసుకుంది.నేటి తరంలో పద్ధతిగా కనిపిస్తే అవకాశాలు రావని గ్రహించిన కీర్తి సురేశ్, ఈ రూల్స్‌ను బ్రేక్ చేస్తోంది. ఈ ముద్దుగుమ్మ రొమాంటిక్ సీన్స్ చేయడానికి సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఇక గతేడాది బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చింది.కీర్తి సురేశ్ బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్‌తో 'బేబీ జాన్" అనే హిందీ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఓ రేంజ్‌లో అందాలను ఆరబోసింది. అయినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక గతేడాది కీర్తి సురేశ్ పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. 15 ఏళ్ల తన ప్రేమను పరిచయం చేస్తూ మహానటి సర్ ప్రైజ్ ఇచ్చింది.కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేశ్. తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేశ్ వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కీర్తి ఫుల్ జోష్‌లో కనిపిస్తోంది. వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. ఇదే సమయంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అప్డేట్స్ ఇస్తుంటుంది.పెళ్లి తర్వాత వరుస ఫొటో షూట్స్‌తో మతి పోగొడుతోంది. అయితే కీర్తి సురేశ్ తాజాగా షేర్ చేసిన ఫొటోషూట్ ఆమె పొట్ట దగ్గర కాస్తా ఎత్తుగా కనిపించింది. దీంతో ఆమె గర్భవతి అయిందంటూ కామెంట్స్ చేస్తున్నారు.దీంతో ఈ ముద్దుగుమ్మ ప్రెగ్నెంటా ఏంటీ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే ,చెబుతున్నారు.



# ఆర్ఆర్ఆర్ లో రాంచరణ్ సీన్ ని మించేలా జక్కన్న ప్లాన్ 3000 మందితో పడవల్లో మహేష్ బాబు ఫైట్






దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో 29 చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని రాజమౌళి పాన్ వరల్డ్ చిత్రంగా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఆస్కార్ సాధించి తెలుగు సినిమా గురించి హాలీవుడ్ వాళ్ళు కూడా మాట్లాడుకునేలా చేసిన జక్కన్న ఈ సారి.. మహేష్ మూవీని హాలీవుడ్ లో కూడా రిలీజ్ చేసే ప్లానింగ్ చేస్తున్నారు. 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రాజమౌళి ఈ చిత్రం కోసం గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాని రంగంలోకి దించారు. మలయాళీ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో విలన్ గా నటిస్తున్నారు. చాలా పకడ్బందీగా రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్ర యూనిట్ హైదరాబాద్ లో ఒక షెడ్యూల్, ఒరిస్సాలో మరో షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేశారు. ఇప్పుడు మళ్ళీ హైదరాబాద్ లో మరో షెడ్యూల్ కి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త షెడ్యూల్ గురించి మైండ్ బ్లోయింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సన్నివేశంలో నీటిలో సాగే యాక్షన్ సీన్ అని తెలుస్తోంది. ఈ సీన్ లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ తో పాటు 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటారట. వందలాది బోట్స్ లో 3 వేల మందితో మహేష్ బాబు పోరాటం చేస్తాడని అంటున్నారు. ఊహించుకుంటుంటేనే ఎగ్జైట్మెంట్ పెరిగిపోతోంది. ఈ సీన్ ని రాజమౌళి ఎలా చిత్రీకరిస్తారు అనేది ఆసక్తిగా మారింది. ఆర్ఆర్ఆర్ చిత్రంలో రాంచరణ్ ఎంట్రీ సీన్ కోసం వేలమంది జూనియర్ ఆర్టిస్టులు వర్క్ చేశారు. ఆ సన్నివేశంలో రాంచరణ్ పెర్ఫార్మెన్స్ కి ప్రశంసలు దక్కాయి. అంతకి మించేలా మహేష్ బాబు పోరాటం 3 వేలమందితో ఉండబోతోందా అనే అంచనాలు ఆల్రెడీ మొదలయ్యాయి. దీనికోసం హైదరాబాద్ లో భారీ సెట్ నిర్మిస్తున్నారట. ఈ సన్నివేశంలో విజువల్ ఎఫెక్ట్స్ పాత్ర భారీగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సన్నివేశం చిత్రీకరణ దాదాపు 30 రోజుల పైనే ఉంటుందని అంటున్నారు. అంటే %ూవీదీ% 29 చిత్రంలో ఈ సన్నివేశం ఎంత కీలకం కానుందో అర్థం అవుతోంది. ఈ సన్నివేశం కోసం మహేష్, ప్రియాంక, పృథ్వీరాజ్ ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. 3 వేలమంది జూనియర్ ఆర్టిస్ట్ లు కూడా సమాచారం.

# అమీర్-పావని వివాహం విషాదం నుంచి బయటపడి రెండో పెళ్లి చేసుకున్న బుల్లితెర నటి



అమీర్ పావని రెడ్డి వివాహం : బిగ్ బాస్ షో ద్వారా చాలా జంటలు ఏర్పడినా, ఆ ప్రేమలు అన్నీ పెళ్లి వరకు వెళ్ళలేదు. మొదటి సీజన్ నుండి ఈ ట్రెండ్ కొనసాగుతున్న తరుణంలో, బిగ్ బాస్ షో 5వ సీజన్‌లో పోటీదారులుగా పాల్గొన్న అమీర్, పావని రెడ్డి ఇప్పుడు పెళ్లి పీటలెక్కారు. వీరిద్దరి వివాహం నేడు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి బిగ్ బాస్ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పావని విజయ్ టీవీలో రెట్టైవాల్ కురువి వంటి అనేక సీరియళ్లలో నటించారు. సీరియల్‌లో పావని నటన చూసి ఇంప్రెస్ అయిన అమీర్, క్రమంగా ఆమె అభిమానిగా మారిపోయాడు. ఇది కాకుండా విజయ్ టీవీలో డాన్స్ మాస్టర్‌గా పనిచేస్తున్న అమీర్‌కు బిగ్ బాస్ సీజన్ 5 షోలో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వెళ్లే అవకాశం లభించింది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని లోపలికి వెళ్ళిన అమీర్, అక్కడ పావనికి తన ప్రేమను వ్యక్తం చేశాడు.పావని కన్నీటి కథపావనికి ఇదివరకే వివాహం అయ్యింది. ఆమె తెలుగు సీరియల్‌లో నటించినప్పుడు ప్రదీప్ అనే వ్యక్తిని ప్రేమించి 2017లో అతడిని వివాహం చేసుకుంది. ఈ జంటకు పెళ్లైన కొన్ని నెలల్లోనే ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ షాక్ నుండి కోలుకోలేక మానసిక ఒత్తిడికి గురయ్యారు పావని. దాని నుండి బయటపడటానికి క్రమంగా షోలలో పాల్గొనడం ప్రారంభించారు. అలా ఆమె పాల్గొన్నదే బిగ్ బాస్ షో.అమీర్‌కి నో చెప్పిన పావనిఅమీర్ ప్రేమను వ్యక్తం చేసినా, పావని అతని ప్రేమకు అంగీకరించలేదు. మొదటి ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నందున పెళ్లి వద్దనే నిర్ణయంలో ఉన్నారు పావని. అందువల్ల బిగ్ బాస్ షో ముగిసే వరకు అమీర్ ప్రేమను పావని అంగీకరించలేదు. ఆ తర్వాత ఇద్దరూ జంటగా బిగ్ బాస్ జంటల షోలో పాల్గొన్నారు. ఆ షోలో టైటిల్ కూడా గెలుచుకున్నారు. ఆ తర్వాతే అమీర్ ప్రేమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు పావని.ప్రేమకు ఓకే చెప్పిన పావనిని పెళ్లి కోసం దాదాపు 3 ఏళ్లు వేచి ఉండమన్నారట అమీర్. అప్పటి వరకు ఇద్దరూ లివింగ్ టుగెదర్‌గా జీవించారు. గత ఏడాదే ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని భావించినప్పటికీ, ఈ ఏడాది ఇద్దరూ పెళ్లి తేదీని ప్రకటించారు. ఏప్రిల్ నెలలో పావనిని పెళ్లి చేసుకోబోతున్నట్లు అమీర్ ప్రకటించారు.అమీర్ – పావని వివాహంఅమీర్ – పావని జంట వివాహం నేడు ఘనంగా జరిగింది. అమీర్ ముస్లిం అయినప్పటికీ హిందూ సంప్రదాయం ప్రకారం తాళి కట్టి పావనిని భార్యగా స్వీకరించారు.

## సౌత్ సినిమాలో అక్కడ జూమ్ చేసి చూపిస్తారు, స్టార్ హీరోయిన్ ఆవేదన



నటి మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. కన్నడలో 'నాను మత్తు వరలక్ష్మి' సినిమాలో నటించారు. తెలుగు, తమిళం, మలయాళంలో కూడా సినిమాలు చేశారు. ముంబైలో పుట్టి పెరిగిన మాళవిక మోహన్, దక్షిణ భారతంలోనే ఎక్కువ అవకాశాలు పొందారు. తన తొలినాళ్ల అనుభవాలను గుర్తుచేసుకున్నారు.హౌటర్‌ఫ్లై ఇంటర్వ్యూలో మాళవిక మోహన్ దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడారు. నాభిపై దృష్టి పెడతారని చెప్పారు.నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని, మాళవిక మోహన్ చెప్పారు.

# కోరుకున్న కారు నెంబరు కోసం బాలయ్య పెట్టిన ఖర్చు ఎంతో తెలుసా



ఏపీ టీడీపీ ఎమ్మెల్యే , నటసింహం నందమూరి బాలకృష్ణ అంటేనే రికార్డులు. చరిత్ర రాయాలన్నా.. తిరగరాయాలన్నా బాలయ్యకే చెందుతుంది. అటు సినిమాలైనా, రాజకీయాలైనా, రియాల్టీ షోలైనా బాలయ్య మార్క్ కచ్చితంగా ఉంటుంది. ఏ రంగమైన తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు బాలయ్య. తాజాగా తాను కోరుకున్న కారు నెంబర్ కోసం రికార్డు స్థాయిలో డబ్బు ఖర్చు పెట్టారు.

నందమూరి బాలకృష్ణ టీజీ09 ఎఫ్0001 ఫ్యాన్సీ నంబర్ కోసం రికార్డు ధరను బిడ్ చేశారు. తనకు కావాల్సిన '0001' నంబర్ కోసం ఏకంగా రూ.7.75 లక్షలు ఖర్చుచేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. దీంతో ఫ్యాన్సీ నంబర్ల వేలంలో తెలంగాణ రవాణా శాఖకు ఒకే రోజున రూ.37.15 లక్షల మొత్తం లభించింది. అది కూడా ఖైరతాబాద్ జోన్ పరిధిలో కావటం విశేషం. ఇక టీజీ09 ఎఫ్ 0009 నంబరును కమలాలయ హైసాఫ్ట్ సంస్థ సొంతం చేసుకుంది. ఎఫ్ 0005 నంబరును జెట్టి ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ రూ.1,49,999 ఖర్చు చేసింది. బాలయ్య ఈ ఫ్యాన్సీ నెంబర్ కోసం ఏకంగా రూ.7.75 లక్షలు ఖర్చు చేసిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. మా బాలయ్య కోరుకున్నది దక్కేంత వరకూ ఎక్కడివరకైనా వెళ్తాడని బాలయ్య శైలిలో డైలాగ్స్ చెబుతున్నారు. అయితే.. గతంలో జూనియర్ ఎన్టీఆర్ 9999 నెంబర్ కోసం.. ఏకంగా రూ. 17 లక్షలు చెల్లించారట.ఇక నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన 'అఖండ 2 – తాండవం' సినిమా చేస్తున్నారు. ఈ మూవీని క్రేజీ డైరెక్టర్ బోయపాటి శ్రీను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. బ్లాక్ బస్టర్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ విద్యా బాలన్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి తమన్ మ్యూజిక్ ఇస్తున్నారు. మరోవైపు గోపిచంద్ మలినేని డైరెక్షన్ లోనూ బాలయ్య ఓ సినిమా చేయనున్నట్లు సమాచారం.

## ఐశ్వర్య రాయ్ సల్మాన్ ఖాన్ సీక్రేట్ గా పెళ్లి చేసుకున్నారా సంచలన వార్త వెనుక నిజం ఏంటి



ఐశ్వర్య, సల్మాన్ ల ప్రేమాయణం అప్పట్లో టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది.. దాదాపు మూడేళ్ళు నడిచిన ఈ ప్రేమకథ చివరికి విఫలమైంది. వీరు ఎందుకు విడిపోయారో ఎవరికి తెలియదు. సల్మాన్ తో ప్రేమాయణం సాగిస్తున్న సమయంలోనే ఐశ్వర్య ఇస్లాం మతం స్వీకరించి సల్మాన్ ని రహస్యంగా వివాహం చేసుకుందనే వార్తలు షాక్ కు గురిచేశాయి.నిఖా వార్తల తర్వాత ముంబైలో ఇద్దరూ కలిసి కనిపించడం, న్యూయార్క్ హనీమూన్ నుంచి తిరిగి వచ్చారనే వార్తలు మరింత సంచలనం రేపాయి. ఐశ్వర్య తల్లిదండ్రులకు ఈ సంబంధం ఇష్టం లేదని. దాంతో గొడవలు జరిగినట్టు రూమర్లు వైరల్ అయ్యాయి.ఇక తన సీక్రేట్ పెళ్లి వార్తలపై స్పందించిన ఐశ్వర్య, నిఖా వార్తలను ఖండించింది. ఇలాంటిదేదైనా జరిగితే ఇండస్ట్రీ అంతా తెలుసుకునేదని చెప్పింది. అవన్నీ గాలివార్తలంటూ కొట్టిపారేసింది. వివాహం లాంటి విషయాన్ని దాచాల్సిన అవసరం లేదని, అలా జరిగితే తానే స్వయంగా ప్రకటిస్తానని, ప్రస్తుతం తన తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నందున పెళ్లి గురించి ఆలోచించడం లేదని గతంలో ఐశ్వర్య స్పష్టం చేసింది. 1999లో విడుదలైన 'హమ్ దిల్ దే చుకే సనమ్' సినిమా సెట్స్ లో ఐశ్వర్య, సల్మాన్ ల ప్రేమ చిగురించింది. 2002లో వీరిద్దరూ విడిపోయారు. తర్వాత ఐశ్వర్య, వివేక్ ఒబెరాయ్ తో కొంతకాలం ప్రేమలో మునిగింది. చివరికి 2007 ఏప్రిల్ 20న అభిషేక్ బచ్చన్ ని ఐశ్వర్య రాయ్ వివాహం చేసుకుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861